ఆదివారము

Reg. No. M. 4479.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Founder: K. NAGESWARA RAO

Editor: S. SAMBHU PRASAD

Vol. 1 * ANDHRA PATRIKA, MADRAS, SUNDAY, 12-7-42 * No. 6

315417

"దాస్యవిముక్తికై నాచితికి నే చిచ్చుపెట్టుకుంటా"

భారత సమస్య

—(:)—

వెంటనే పరిష్కరించాలి

లండనుసభలో తీర్మానం

(మా ప్రత్యేకవిలేఖిని)

లండను, జూలై 11:—

'భారతదేశానికి స్వాతంత్ర్యమిచ్చి, జాతీయప్రభుత్వం స్థాపించటానికి అవకాశమివ్వాలి' అనే తీర్మానం లండను కింగ్స్వే హాలులో జరిగిన సభలో ఆమోదించబడింది.

ప్రపంచఅత్యావసరస్థితిని, భారతదేశసంబంధమును గమనించి వెంటనే స్వాతంత్ర్యమిచ్చి భారతసమస్యను పరిష్కరించవలెనని తీర్మానింపబడెను.

సోషలిస్టు లీడరు పాల్మీదత్తు, సోషలిస్టు ఎం. పి. స్లోక్, కృష్ణమీనన్ గార్లు సభలో మాట్లాడిరి.

దత్తుగారు భారతస్వాతంత్ర్యసాధన యుద్ధయత్నాలలో ఒక భాగమనియూ, బ్రిటనుప్రజలపై ఈసందర్భమున బాధ్యతమెండుగగలదనియు, ఫాసిస్టు వ్యతిరేకోద్యమములో సోవ్లాను ట్రేడ్ యూనియన్ నాయకులను, వైతునాయకులను, జాతీయ సేవకులను నిర్బంధమునుండి వదలినచో ఫాసిస్టు వ్యతిరేక పోరాటము ప్రజలనుకూడగట్టుకునిరాగలదనియు చెప్పిరి.

మీనన్ గారు ఇండియాతో తిరిగి రాయబారాలు జరిపి, జాతీయప్రభుత్వ నిర్మాణం చెయ్యవలెననిరి.

ఇండియా బాలటు

ఇండియావిషయమై ప్రజాభిప్రాయాన్ని కనుక్కొనటానికి ఏర్పాటుచేయవలసిందిగ సోషలిస్టు ఎం. పి. లను ఇండియాలీగువారు కోరారు. అది ఈ సభలో ప్రకటించబడింది. అందులో "మీరు భారతదేశానికి స్వాతంత్ర్యమిచ్చి జాతీయ ప్రభుత్వం నిర్మించటానికి అంగీకరిస్తారా? ఇందుకు లండను 72 మండలాలుగ విభజించబడి లక్ష ఫారములు ఇల్లాంటివి పంచిపెట్టబడి మొదటి ఫలితాలు ఇవాళసభలో ప్రకటించారు. అవి చాలాఉత్సాహకరంగా ఉన్నాయి. స్కాట్లండులోనూ, దేశంలో ఇతరభాగాలలోను ఓట్లు తీసుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇండియా లీగువారుచేసే ప్రశంసనీయకార్యాన్ని భారతీయులిచ్చట హెచ్చుగా కొనియాడుతున్నారు

స్వీడిష్ నావముంపు

16 మంది కనిపించటం లేదు

లండను, జూలై 12:—

బాల్టిక్ సముద్రప్రాంతాన స్వీడిష్ జలాల్లో లూలీ అనే స్వీడిష్ నౌక ముంచివేయబడిందని నిన్నటిరాత్రి స్వీడిష్ ప్రభుత్వప్రకటన ఒకటి తెలుపుతోంది. ఇది 5600 టన్నులనావ. నిన్నమధ్యాహ్నం ఇది వాస్టలిక్ పు కొంచెం అవతల టార్పెడో చేయబడి వెంటనే మునిగిపోయింది. ఆజలాంతర్గామిని యుద్ధనావలు, విమానాలు వెంటాడాయి. లూలీలో 24 గురు నిబ్బందిఉన్నారు. అందు 16 గురు యిపుడు లేరు. అయితే, స్వీడిష్ యుద్ధనౌకలు మంచి దెబ్బలు గొట్టడంవల్ల నీళ్లపై కొంత నూనె తేలుటవల్ల ఆజలాంతర్గామి ముంచివేయబడియుండవలెను. లేదా దెబగొట్టబడి యుండవలె నని స్టాక్ హోంనుండి వార్త వచ్చినట్లు బిబిసి వార్తాసంఘం వినిపించింది.

రష్యావాళ్లు ముంచలేదు

ఆడా, గార్డన్, గోలియన్, మరొక స్వీడిష్ కావ్వాయిరి రష్యాజలాంతర్గాములే ముంచిన వని అతురాజ్యాలవారు గావించిన ఆరోపణ లెంతమాత్రం నమ్మరాదని టాస్ ఏజన్సీ చెపుతోంది.

ముగ్గురు నాజీఏజెంట్ల అరెస్టు

జూలై 11:—

టెహరాన్ వార్త: మిత్రమండలికి ఇరాన్ కుగల సంబంధాలను విషమస్థితిలోకి త్రోవడానికి ప్రయత్నిస్తున్న చర్యల నిదుర్కొంటూ ముగ్గురు నాజీ ఏజెంట్లను పోలీసులు పట్టుకొన్నారు. అందు రూపెల్ అనేవాడు ఇరాన్ రైతు వేషం వేసుకొని బ్రిటిషువాళ్లకు వ్యతిరేకమైన గాసిపార్తల వ్యాపింపచేస్తున్నాడు. ఇరానియన్లను పెళ్లి చేసుకున్న బర్గరు జర్మనుస్త్రీలను పోలీసులు అరెస్టుచేశారు. అందొకామె టెహరాన్ లో పెద్ద వ్యాపారస్థుని భార్య.

గాలిగుమ్మటములలో నర్సులను దించుట

యుద్ధరంగములో గాయపడినవారికి చికిత్సలుపుటకై రష్యావారు నర్సులను గాలిగుమ్మటములవారు యుద్ధముజరుగు ప్రదేశములలో దింపుటను ఈదృశ్యము చూపుచున్నది.

ఎల్ అలమీనుకు పడమరగా బ్రిటిషుసేనల పురోగమనం

మిత్రమండలిసేనలు 5 మైళ్లు ముందుకు నడుచుట

దక్షిణపుదిక్కున జెనరలు రోమెలుపోటు

కెయిరో, జూలై 11:—

నిన్న బ్రిటిషుసేనలు ఎల్ అలమీన్ నుండి పడమరగా సుమారు 5 మైళ్లదూరం ముందుకు సాగినవని అధికారరీత్యా ప్రకటించారు.

ఉత్తరదిక్కున తీవ్రయుద్ధం

ఇవాళ ఉత్తరభాగమున తీవ్రముగా యుద్ధము జరిగింది. దక్షిణప్రాంతమున మరింత పోరాటం జరిగింది. ఇది చాలావరకు మిత్రమండలి శతఘ్నిదళములు, ఆక్సిసువాహినుల మధ్య జరిగింది. పరిమితమైన విజృంభణ ప్రారంభింపబడినది. అందులోమిత్రమండలివారిదే ఇంకా పైచేయి యని కెయిరోలో అంటున్నారు. శుక్రవారంనాడు ఎల్ అలమీన్ యొక్క ఉత్తరప్రాంతమున జరిగిన పోరాటమునందు 18 ఆక్సిసుటాంకులు నాశనమొనర్పబడినవి. 1500 మంది ఖైదీలు, ఎక్కువగా ఇటాలియనులు, పట్టువడిరి.

ఈజిప్టులో జరుగుచున్న కొత్తపోరాటమునందు జనరల్ ఆచిన్లెకు మొదటదాడి ప్రారంభించినట్లున్నదని లండనులోని అధికారబృందము ఇవాళ అన్నారు. దక్షిణమున శత్రుదాడి కొంచెం తర్వాతజరిగినట్లున్నది. ఉభయపక్షములు జరిపినదాడులు పరస్పర సంబంధంలేకుండ జరిగినట్లు కనిపించుచున్నది.

బ్రిటిషు బాంబర్లన్నీ పనిచేసినవి

శుక్రవారమునాడు ఎల్ అలమీన్ ప్రాంతమున లేక మెట్టయుద్ధములోనికి బ్రిటిషువారి ఎడారి విమానదళములలోని బాంబర్లన్నీ పంపింపబడినవి. ఆక్సిసు కవచిత బలములను అవి యెడతెగకుండా బాంబు చేయుచూ, మరంఫిరగులతో దెబ్బతీసినవి ఆకాశ శతఘ్నిదళములవలె అవి పనిచేసి, శత్రుటాంకులు, కవచిత మోటారు జట్లను నాశనము చేసి, ఫిరంగులను పనిరాకుండ చేసి, అమిత గందర గోళము కలిగించినవి. శత్రు విమానాలు మిత్రమండలి సేనలను బాంబుచేయ యత్నించకుండా ఫైటరుజట్లు యుద్ధక్షేత్రములో నిరంతరము కాపలా తిరుగుచుండెను. ఆక్సిసు విమానపక్షములో నిలిచియుండిన విమానాలను అచ్చటి నుండి కదలకుండచేయుటకు ఆ విమానములపై దాడులు తీవ్రతర మొనర్పబడినవి.

ఎల్ అలమీన్ రంగ ఉత్తరప్రాంతమున మిత్రమండలిసైన్యపురోగమనమునకు బ్రిటిషు, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియను వైమానికులు నడుపుచుండిన ఫైటర్లు దిట్టమైన తెరవలె ఆచ్ఛాదనగా నుండినవి. అవి ఆరుమూర్లు ఆక్సిసు విమానజట్లతో పోరాడినవి. ఒకజట్టులో జర్మను డైవుబాంబర్లు, బాంబర్లు, ఫైటరు రక్షణక్రిందవచ్చినవి. అందులో మూడుజర్మను ఫైటర్లు మూడు ఇటాలియను విమానములు నాశన మొనర్పబడినవి. నాలుగు బ్రిటిషు హరికేను ఫైటర్లు తిరిగిరాలేదు. ఆక్సిసువారు ఎక్కువగా ఇటాలియను ఫైటర్లను వాడుచున్నారు. గత 10 దినాలలో మిత్రమండలి బాంబర్లు, ఫైటర్లు గోమెలు సేనపైన, ఉత్తరాఫ్రికాలో శత్రురేవులపైన 5000 కుపైగా దాడివిహారములు జరిపినవి. చాలావరకు దాడులు పగలేజరిగినవి.

ఒకనాడు పడమటి ఎడారిలో 24 ఘంటల విహారములో 130 బాంబర్లు, 127 ఫైటర్లరక్షణక్రింద వెళ్లి ఎల్ అలమీనుకు పైభాగాన్నున్న శత్రుసైన్యనివహములపై దాడి జరిపినవి. 75 కిట్టిహాక్ బాంబర్లు ఎల్ దాబా విమానాశ్రయంపై దెబ్బతీసినవి. 166 స్పిట్ఫయర్ హరికేను ఫైటర్లు గంటగంటకు యుద్ధక్షేత్రమున తిరిగినవి. రాత్రి 84 వెలింగ్టనులు, 8 లిబిరేటర్లు, 6 బ్లెన్హైంలు ఎల్ దాబాప్రాంతమున శత్రులాగీలను, బెంఘాజీ ప్రాంతనావలను బాంబుచేసినవి.

జర్మనులు ఒకస్థానమును ఆక్రమించుట

జర్మనులు దక్షిణమున జరిపినదాడిలో క్వాటరాసంటకొనసనున్న ఒక బ్రిటిషురక్షణ

(2-న పేజి చూడుడు)

స్పెయినులో పునః రాచరికం!

డాన్, జూన్ క్రొత్తరాజు

లండను, జూలై 11:—

బేసిల్ వార్త:—స్పెయిన్ లో తిరిగి రాచరికం త్వరలోనే వెలుస్తుందని బెర్లిన్ లోని బోస్లర్ నాక్రిచటన్ అధికారవర్గాలనుండి తెలుస్తోంది. స్పెయిన్ విదేశాంగమంత్రి ఈ సందర్భంలో పోపు జోక్యం కోసమే రోమ్ పోయి వచ్చినాడట. జర్మను అధికారులుచాలా మానం దాల్చిఉన్నారు. ఆ ఛార్జ్ డి రాజు మూడవకుమార్డు డాన్ జూన్ నేక్రొత్తరాజుగ పెడతారని బెర్లిన్ వార్త చెపుతోంది. స్పెయిన్ లో రాచరికం వస్తేడాన్ జూన్ నే రాజుగా చెయ్యాలని తండ్రి నియమించిఉన్నాడు.

చీనా సైనికుల విజయములు

జపానుసేనలను చీనావారు తరిమివేయుచున్నారు

చుంకింను, జూలై 11:—

నేటి రాత్రి (శనివారము) చీనా సైనికాధికారు లీ క్రింది ప్రకటన గావించిరి:—

కయాంగ్సీ రాష్ట్రరాజధానిపట్టణమగు నాంచాంగునైపుగాను లింప్యాన్ నైపుగారు పారిపోవుచున్న శత్రువులను చీనావారు వెనుకనుండి తరుముచున్నారు. మనసైనికులు అనేక ముఖ్యప్రదేశముల నాక్రమించుకొనిరి. ఇంకను మనవారు శత్రువులను తరుముచునే యున్నారు. నాంచాంగ్ లోను ట్సంగ్ జెనులోను, చాంగ్ నూ లోను శత్రుహత శేషులను మనవారు పట్టివేసిరి.

తూర్పు చెకియంగులో (కయాంగ్సీ తూర్పున) ట్సింగ్ టీను పరిసరములలో ఘోర యుద్ధము జరుగుచున్నది. శత్రుసేనలు లిషుమైనుండి ఆగ్నేయముగా తరిమివేయబడినవి.

జపాను స్థావరములవై మిత్రమండలిదాడులు

చుంకింను, జూలై 12:—

నాంచాంగ్ విమానాశ్రయముపైనను, కయాంగ్సీయందలి కానసదిలోని నావల మీదను మిత్రమండలివారు మరియొకసారి ఘోరదాడి చేయగా అధమపక్షము 10జపానీసు విమానములు, ఒక జర్మను రవాణా నావ నాశమయ్యెను.

లించ్వానువై మిత్రమండలి విమానదాడి

చంకింగ్, జూలై 11:—

అమెరికా విమానశాఖాధికారులీ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

జూలై 10 తేదీన మిత్రమండలివిమానములు లించ్వానునందలి జపానువారి ప్రధానకార్యాలయములపై బాంబులు వేసెను. ఫలితములు సంతృప్తికరముగా నుండెను. మన విమానములు రెండు తిరిగి రాలేదు."

(లించ్వాను నాంచంగుకు 60మైళ్ళ దక్షిణమున నున్నది)

జర్మనువారి ఓటమి

3 రోజులనుండి జరుగుచున్న యుద్ధములో గొప్ప అపజయము పొందినమీదట కయాంగి రాష్ట్రములో పోటు గావించుచుండినజపాను సేనలు లించ్వాను వైపుగా వెనుకకు తగ్గుచున్నవని నిన్న చీనా సైనికాధికారులుప్రకటించిరి.

చీనావారి తీవ్ర ప్రతిఘటన

బొంబాయి, జూలై 11:—

కయాంగ్సీ రాష్ట్రములో చీనావారి ప్రతిఘటన తీవ్రమగుచున్నట్లు నిన్న చంకింగులో గావింపబడిన ప్రకటనవలన తెలియుచున్నది. ఫెంచంగ్ దక్షిణమున, చీనావారిని బలీయమగు స్థావరములనుండి వెడలగొట్టవలెనని జపానువారు ప్రయత్నించిరిగాని జూలై 8వ తేదీ సాయంత్రము చీనావారు తిరుగుదాడి గావించి జపానువారి ప్రయత్నమును భగ్నం గావించిరి. అంతట జపానువారు నాంచంగ్ లించ్వానువైపుగా వెనుకకు వెళ్లిపోయిరి. సింగ్రాను, పెంగ్ ఘులలో నున్న జపానుసైనికులను చీనావారు పట్టివేసిరి. జూలై 9 తేదీన చీనావారు నాంచంగును పట్టుకొన్న మీదట, లించ్వానువైపు ముందుకు పోవుచున్నారు.

జూలై 7 తేదీన తూర్పు కయాంగులో 10 వేలమంది జపాను సైనికులు లిషుయైనుండి పోటు గావింపగా చీనావారు వారితో ఘోరముగా పోరాడిరి. జూలై 9 తేదీ నాటికి పోరాటమింకను జరుగుచుండెను.

నదిప్రక్కగా రెండుదిక్కులనుండి ముందుకు వచ్చుచున్న జపానీసుదళములను చీనావారు ఆపిరని సెంట్రల్ న్యూస్ ఏజన్సీకి వార్తవచ్చినది. లిషుయైలోని శత్రుబలము వృద్ధియైనది.

కయాంగ్సీ-చెకియాంగు సరిహద్దున క్వాన్ ఫెంగువద్ద చీనావారి ఒత్తిడివలన శత్రువులు పారిపోవలసినవారైరి. క్వాన్ ఫెంగ్ వద్ద శత్రుహత శేషము కొద్దిగా మాత్రమే కలదు.

మంగళ, బుధవారములలో, సోకియను రాష్ట్రమునందలి ఒక నదిమీదనున్న కింగోలో పై జపాను విమానములు దాడులు గావించెను. ఈ రెండుదాడులలోను నష్టము బహుస్వల్పముగా నుండెను.

ఈ చర్యను నీరోచర్యతో నాబోల్చుట?

ఈ పోలికలో భాషాసారస్యం లేదు

ఒక వృచ్ఛకునకు మహాత్ముని సమాధానం

అహమ్మదాబాదు, జూలై 12:—

"మీకున్ను నీరోకున్ను భేదమేమిటి? రోంపట్నం ఒకచెంప తగలపడిపోతుంటే నీరో ఫిడేలుమీద వాయింపకుంటూ ఉన్నాడట. మీరుగూడ ఒకవెద్ద చిచ్చుపెట్టి ఆదావాగ్ని నార్పలేక సేవాగ్రాంలో నీరోవలె ఫిడేలు వాయింపకుంటూ ఆనందంగా ఉంటారా" అని గాంధిమహాత్ము నొకరు వృచ్ఛజేసిరి.

దానికి నేటి హరిజన్ లో సమాధానం చెపుతూ గాంధిమహాత్ము దిట్టు వ్రాయుచున్నాడు:—

"నేను పెట్టబోయె చిచ్చును వెలిగించే నిప్పుపుల్ల దమ్ముకోకుండా ప్రజ్వలించితే ఆ భేదమేమిటో తెలుస్తుంది. నేను అప్పుడు సేవాగ్రామంలో ఫిడేలువాయించుకుంటూ ఉండకుండా, నేను పెట్టిన చిచ్చుమంటలు సరియైన మార్గాన పోయేటట్లు నిరోధంతో నడపలేకుంటే' ఆ మంటలలో నేనే ఆహుతి అవుతానని మీరు తెలుసుకోవచ్చు. అయితే

మిమ్మలను ఒకమాట అననలసిఉన్న [illegible] చేయబోతున్నానని అందుకు నిండి [illegible] మీద వేయట మెందుకు? ఎంతకాలంనుంచో దీర్ఘకోవలసి ఉన్న ఋణాన్ని తీర్చుకోటానికి నేనిప్పుడు ప్రయత్నించేస్తున్నాను. ఇప్పుడు ఆ ఋణం తీరిస్తేతప్ప నాప్రాణం నిలవదు."

"బ్రిటిషువారు యెప్పుడును బానిసలుగ నుండరు" అనే పాటను ఆపాలకులువారి పాఠశాలలందు మాకు నేర్పుచున్నారు. వారిక్రింద బానిసలుగ నున్నవారిలో ఆశృంఖలమును తెంచుకొనవలెననుకున్నవారు మాకలుగకుండ యెటులజీయగలరు? బ్రిటిషువారు తమ స్వాతంత్ర్యరక్షణకుపై తమ రక్తమును నీటివలె ధారపోయుచు బంగారమును వెదపెట్టుచున్నారు గదా? అటువంటప్పుడు ఇండియాను ఆఫ్రికాను దాస్యములోనుంచుట తమహక్కని తలంచెదరా? భారతీయులు దాస్యవిముక్తికై వారు చేసినంతమాత్రమైన చేయవలదా? జీవచ్ఛవంగా ఉండకుండా యీ ఆదినుండి విముక్తి పొందటానికి తన్నుచితిని దాను ధైర్యముకొని చిచ్చుపెట్టుకొనువానిని నీరోతో బోల్చుటలో యేమాత్రం భాషాసారస్యంలేదు."

చౌకగా ధాన్యం అమ్మండి

—(::)—

లేకపోతే దేశములో అల్లరులు జరుగవచ్చును

వర్తకులకు గాంధిమహాత్ముని సలహా

అహమ్మదాబాదు, జూలై 12:—

గాంధిమహాత్ముడు ఈవారం హరిజనపత్రికలో ఇట్లు వ్రాసినాడు:—

ధాన్యపువర్తకులనుగురించి అత్యంత నిష్ఠూరంగా కులీనులైన బీదప్రజలు అనేకమంది వద్ద నుంచి నాకు కనికరంపుట్టించేజాబులు వచ్చుచున్నవి. ఆఉత్తరముల సారాంశ మిది: "ఈ వర్తకులవద్ద సరుకుఉన్నను, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటె హెచ్చుధరలకు ఇస్తేతప్ప, ధాన్యమును అమ్మనటువంటి ఈ వర్తకులకు మేము ఎందుకు సేవచేయవలెను. ఈ వర్తకులు చెప్పేధరలు మాకు అసలే అందుబాటులో లేవు. మేము తిండిలేక మాడిపోనైనాపోవాలి, లేదా లూటీచేయాలి. ఇంతేతప్ప మాకు మార్గం వేరేయున్నది?"

న్యాయమైన ఫిర్యాదు

ఈ ఫిర్యాదు న్యాయమైనది, అందరు చేసేదే. ఇలాంటి స్థితి గతులకు ప్రభుత్వందే చాలా జవాబుదారియని అనడానికేమీసందేహంలేదు. వారు సరుకును నెలుపలికి పంపివేశారు. దేశంలోన్న సరుకుతో ఏమిచేయాలనో వారికి తెలియదు. ధరల నియమంచేయవలెను. తపాలా ఆఫీసులలో స్టాంపులను ఎట్లా కొనగలుగుచున్నారో, అదేవిధంగా ప్రజలు ధాన్యం కొనగలిగిన ధాన్యపుఆఫీసులను ప్రభుత్వం వారు ఏర్పాటుచేయవలెను. కాని, ప్రభుత్వం వారికి వివేకం ఉదయించేలోగా, ప్రజలు తిండిలేక మాడజాలరు. అందువల్ల వర్తకసంఘం మొత్తం ఈ వ్యవహారాన్ని తామేతీసుకొని బీదలకు న్యాయమైనధరలకు క్రమంగా ధాన్యం సరఫరా అయ్యేటట్లు మాడవలెను. అది వర్తకసంఘధర్మము. మానవదయతో వారట్లు చేసేయత్నానికి ప్రభుత్వం అడ్డురాదు. నిజానికి ఆపని ప్రభుత్వంవారిదే యైనా, ఆపనిని వర్తకులుచేస్తే అది నిజంగా ప్రభుత్వానికి తోడ్పాటుగా ఉంటుంది. ఇందుకు ఇండియాలో వ్యాపారసంఘమంతటియొక్క విచ్ఛిన్నకపహకారం అవసరం కాని రాష్ట్రాలలోనో, జిల్లాలలోనో ప్రారంభం చేయవలెను. ఈ విషయంలో ఆలస్యం పనికిరాదు. ఆకలికి హద్దుఆజ్ఞలు లేవు. సరాసరంగా చురుకుగా ఉదారమైనచర్యలు తీసుకొనకుంటే ధాన్యపుఅల్లరులు దేశమంతటా బయలుదేరక తప్పవు.

రీటా

తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, వేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిచోట దొరకును. వెల సీసా 12 అణాలు.

సూర్యకుమారి:

రీటా మంచి సువాసన కలిగి, వాడిన వారికి ఎంతో చల్లదనమును చేకూర్చును. ఇకమీదట ఎల్లప్పుడు రీటానే వాడవలయునని నేను ఒక నిశ్చయమునకు వచ్చితిని.

రీటా
హెయిర్ టానిక్

రీటా కంపెనీ, 131 బ్రాడ్వే, మద్రాసు.

నోటీసులు

హిందూపురం పంచాయతి కోర్టు
O. S. No. 40/41.

వాది:—లేపాక్షి సైయ్యద్ నబీసాబు, హిందూపురం.

ప్రతివాదులు — 1. హనుమంతప్ప, 2 నంజమ్మ, 3. అశ్వర్థప్ప, 4. కిష్టప్ప.

ప్రతివాదులకు తెలియజేయడమేమనగా పై కనుపరచిన నెంబరులో మీకు ఎన్నిసార్లు నోటీసు పంపినను సమన్లు జారీకాలేదు. సదరి నెంబరు 16-7-42 తేదీ పగలు 11 ఘంటలకు వాయిదాపడినది మీరు హాజరై ఆక్షేపణ తెలుపనియెడల వాదిసమక్షమను తీర్మానింపబడునని యిందుమూలకముగా తెలియజేయడమైనది.

భూపాళం వెంకటసుబ్బయ్య,
పంచాయితీకోర్టు ప్రెసిడెంటు.

శ్రీకాకుళం డి॥ మున్సబు కోర్టులో
O. S. 262/32 E. P. 276/41,
E. A. 596/41 E. A. 599/41.

వాదులు:—రత్నాల క్రిష్ణచంద్ర చౌదరి వగయిరాలు.

ప్రతివాదులు:—పంచరెడ్డి రామన్న వగయిరాలు.

వాదులు డిక్రీ అమలు కోరి E. P. 276/41 నెంబరున మోమను దాఖలు చేసినారు E. A. 596/41 నెంబరులో అమలు మోమనులో విశేంబ క్షమించుటకు పిటీషను దాఖలు చేసినారు E. A. 599/41 నెంబరులో 10 వ ప్రతివాదిని మేజరుగా డిక్లేరు చెయ్యమని పిటీషను దాఖలుచేసినారు. పయి నెంబర్లలో 10 వ ప్రతివాది పంచరెడ్డి అనిరప్పడు పురపు అప్పయ్యకు నోటీసులు యేమనగా పై నెంబర్లు పిటీషన్లు తే 15-7 42 దీకి వాయిదాపడినది ఆనాడు కోర్టులో ఆక్షేపణలు తెలియచేసుకోవలెను లేనియెడల 10 వ ప్రతివాది పరోక్షముందు అర్జన్లు జారీకాబడును.

(Sd.) N. NARASIMHASWAMY,
Advocate for D. H.

బెంగాల్ నాగపూరు రైల్వేకంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లండులో స్థాపింపబడినది)

పూరీలో రథజాతర

యుద్ధ పరిస్థితులవల్లను, రైలు సర్వీసులు తగ్గిపోవుటవల్లను రథజాతర ఉత్సవముల సందర్భమున పూరీకిపోవు యాత్రికులకు బి. ఎన్. రైల్వేవారు తగిన ప్రయాణ సౌకర్యములు చేయజాలరు.

మామూలుగా ఆర్డినరీ రైలు నులలో స్థలమునకు చాలినంత మంది ప్రయాణీకులకు టిక్కెట్టు యిచ్చినవెంటనే బుకింగు నిలిపివేయబడును. కావున పూరీకి ప్రయాణము చేయదలచుకొన్న ప్రజలు వారి శ్రేయముకొరకే ప్రయాణము మానుకొనవలసిన దని సలహా నొసంగుచున్నాము.

ఆర్షరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములనుకొన్నారి మాడుడు:

1. అభ్రకభస్మము (అమృతమంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసుధాకరాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (పరమ ప్రమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (చాతురోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ కెం. 6
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎస్.

రాసోష్ దక్షిణమున నాజీల క్రొత్త పోట్లు

డాన్‌నది దాటుటకు జర్మనీనుండి క్రొత్తసేనలు వచ్చుచున్నవి

200 మైళ్లపర్యంతము ఘోరసంగ్రామము

మాస్కో, జూలై 11:—

15 రోజులక్రింపట కురుస్కు వద్ద ప్రారంభమై, బయల్ గొరోడ్, వాల్షాన్స్కు రంగములకు వ్యాపించి అతితీవ్రముగా జరుగుచుండిన జర్మనులపోటు యిప్పుడు 200 మైళ్ల ప్రదేశమునకు వ్యాపించినది. రాసోషును పట్టుకొన్నమీదట జర్మను లాపట్టణమునకు దక్షిణముగా రెండుచోట్ల ముందుకు వచ్చుచున్నారు. జర్మనులకు జనసమ్మర్దము, యుద్ధసామగ్రినష్టము - విపరీతమేయైనను, తాము నిర్ణయించుకొన్న కాలక్రమపట్టికకు జర్మనులు చాల వెనుకపడియున్నను ఈపోటు నందు జర్మనులకుకలిగినలాభము అపరిమితమేయని అంగీకరింపవలసియున్నది. స్థితిగతులు చాల విషమముగా నున్నవని, మాస్కోలో నిష్కపటముగా గ్రహింపబడుచున్నది. ఈ విషయమును రష్యాప్రజలు గ్రహించుటచేత యితోధికమను త్యాగము గావింప సిద్ధపడుచున్నారు.

జర్మనుల నష్టములు

సోవియటు అధికారులు అర్ధరాత్రి సమయమున ఈక్రింది ప్రకటన గావించుచున్నారు:—

జూలై 11 వ తేదిన మనసైనికులు వరోనెజ్ పరిసరములలోను, కాంటిమిరోవ్కా, లిస్కాంకు ప్రాంతములలోను శత్రువుతో ఘోరముగా పోరాడిరి. ఇతర ప్రాంతములలో యెక్కువ మార్పులు లేవు.

బాల్టిక్ సముద్రములో మన యుద్ధనౌకలు గ్రీజర్మను రవాణావాహనములను (అన్ని కలిసి 46 వేల టన్నుల బరువు కలవి) ముంచెను.

అర్ధరాత్రి అనుబంధ ప్రకటనలో ఈక్రింది విధముగా కలదు.

వరోనెజ్ పశ్చిమమున మన సేనలు శత్రువుకు అపరిమితనష్టము కలుగజేసిరి. 2 వేల జర్మనులు హతులైరి. 47 పెద్ద ఫిరంగులు, 77 లారీలు యితర యుద్ధసామగ్రి నాశము గావింపబడెను. కొన్ని రోజుల యుద్ధములోమన టాంకులు 4 వేల శత్రు సైనికులను అధికారులను, 72 ఫిరంగులను నాశము గావించెను. కాలినిన్ రంగములో నొక ప్రదేశమున మన సైనికులు జర్మనులను ఒకజనావాసమునుండి పారద్రోలిరి. శత్రువులలో కొన్నివందలమంది హతులైరి.

రష్యావారి తీవ్రప్రతిఘటన

మాస్కో, జూలై 11:—

రెడ్‌స్టార్ పత్రిక ఇట్లు వ్రాయుచున్నది:- రాసోష్ పట్టుకొన్నమీదట జర్మనులు ముందుకు వెళ్లుచున్నారు. రాసోషుకావల ఘోరపోరాటములు జరుగుచున్నవి. జనసంఖ్యలో హెచ్చుగానున్న జర్మనులు రష్యావారు ఘోరముగా ప్రతిఘటించుచున్నారు.

కపటోపాయముచే రష్యావారు టాంకులను పట్టుకొనుచుండుటచేతను, టాంకులను నాశము చేయు ఫిరంగులు కాల్చుచుండుటచేతను డాన్‌నది తూర్పుతీరమున నున్న జర్మనులు ముందుకు వెళ్లుట దుర్ఘటముగానున్నది. ఐనను వరోనెజ్ పశ్చిమమున యుద్ధముజరుగుచున్నప్రాంతము విస్తరించుచున్నది. టాంకులు హెచ్చుకొని పోరాటలో ప్రదేశములలో ఆటమాటికి రైలుమార్గంలో దిగిన జర్మనులు పల్లెలలోనికి ఒక్కరొక్కరే ప్రవేశించుచున్నారు. ఈ టాంకులు కాల్చు రష్యనులు వారిని ప్రతిఘటించుచున్నారు. ఈ రంగమునందలి పైగృతిదిక్కున ప్రక్కవాటుగా రష్యావారి మీదికి జర్మనులు రాబ్రయత్నించిరి. కాని మన ప్రయత్నము భగ్నమయ్యెను. ఈ రంగమునందలి ఉత్తరదిక్కునగూడ యిట్టిప్రయత్నము నురికెయుటచే భగ్నమయ్యెను. కాంటిమిరోవ్కా వద్ద జర్మనులు రాబ్రయత్నించిరి. కాని మన ప్రదేశమే. కాని అక్కడ మాస్కోపై దాడి యుండెను. రాసోషుకు 45 మైళ్ళ దూరమున మాత్రమే యున్నది.

లిస్కాంకు రంగమునందు జర్మనులు గావించుచున్న పోరుమిక్కటమై తీవ్రముగా నిలచు సంగతులు తెలియలేదు.

విషమపరిస్థితులు

లండను, జూలై 11:—

మాస్కాలోనుండి రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

15 రోజులక్రింద ప్రారంభమైన జర్మను పోటు యిప్పుడు 200 మైళ్ళ పర్యంతము విస్తరించుచున్నది. రష్యావారు స్టాలిన్‌గ్రాడ్ నుండి ఉపసంహరించుకొనుటచేత జర్మనులు తమరంగమును పునర్నిర్మించుకొనగలిగిరి. మధ్యరష్యా, ఉత్తరరష్యాసేనలనుండి దక్షిణరష్యాసేనలను వేరుచేయుటకు జర్మనుల ప్రధానోద్దేశ్యమైయుండెను. ఈ ఉద్దేశ్యము నెరవేరకపోయినను, జర్మనులు 15 రోజులలో చాలదూరము ముందుకు వెళ్లినారని అంగీకరింపవలెను. కురుస్కు నుండి డాన్ పశ్చిమతీరమునకు రెండురోజులలో వెళ్ళ వీలుపునని జర్మనులు తలచియుండెను. డాన్‌నదిని 24 గంటలలో దాట వీలపనియూడ వారు తలచియుండిరి. కాని డాన్ నదిని కొద్దిసేనలు దాటుటకు వారముపైగా పట్టెను. రష్యాసేనలు గత సంవత్సరము రష్యా యెంత బలీయముగా నున్నవో యిందు సలన స్పష్టముకాగలదు. కాని ప్రస్తుత జర్మను పోటువలన రష్యావారి కనేక అనర్థములు కలుగవచ్చును. కనుక, స్థితిగతులు చాల విషమముగనేయున్నవని గ్రహింపవచ్చును మే, జూన్ మాసములలో చేయజాలని పని జూలైలో జర్మనులు కొనసాగించిరి. చాలదూరము రష్యాలోనికి చొచ్చుకొని పోయిరి. సంఖ్యాబలముచేతనే జర్మనులు ముందుకు వెళ్లగలిగిరని అందరికి తెలియనున్నది.

జర్మనీనుండి కొత్తసేనలు వచ్చుచున్నవి

మాస్కో, జూలై 11:—

రూటర్ ప్రత్యేకవిలేఖరి యిట్లువ్రాయుచున్నాడు:—

వరోనెజ్ వద్ద జర్మనుసేనలను డాన్‌నది దాటించుటకై జర్మనుసేనాని యగు వాన్ క్లైస్టు జర్మనీనుండియు, రష్యాయందలి యితర రంగములనుండియు క్రొత్త సేనలను తెప్పించుచున్నాడు. ఖార్కాఫ్‌నుండి సైనికులు బైసికిళ్లమీద వచ్చుచున్నారు. వరోనెజ్ పశ్చిమమున మార్షల్ టెమిషంకో జర్మనులు నిరంతరముగా చేయుచున్న దాడులను మరలించుచు, బలీయమగు తిరుగుదాడులు గావించుచున్నాడు. కొన్నిస్థలములలో జర్మనులు సోవియటు రక్షణశ్రేణులను భేదించిరి. కాని వారు యెక్కువ దూరము చొచ్చుకొనిపోలేదు. డాన్‌నది దాటిన జర్మనుసైనికులకు తగిన ప్రతిఘటనము ముట్టుచున్నది. ఒకచోట జర్మనులు నది దాటగా ఒక పదాతిదళమును 100 టాంకులను రష్యాసైనికులు ప్రధాన జర్మనుసేననుండి వేరుచేసిరి.

కురుస్కు-వరోనెజ్ ఉత్తరమున సోవియటు రాకపోకల మార్గములను అరికట్టబ్రయత్నించిన జర్మనులను రష్యావారు పసుకకు నెట్టివేసిరి. ఇచ్చట జర్మనులు కందకములు త్రవ్వుకొని ఆత్మరక్షణము గావించుకొనుచున్నారు. టాంకులను స్థిరమైన ఫిరంగులుగా మార్చుకొనుచున్నారు. రష్యావారిదాడుల నాపుటకు జర్మనులు తమ విమానములపై నాధారపడుచున్నారు.

కాలినిన్ రంగము

మాస్కో, జూలై 11:—

9 రోజులనుండియు కాలినిన్ రంగములో నిరంతరముగా పోరాటము జరుగుచున్నది. ఈ మూడురోజులలో రష్యారక్షణశ్రేణులను భేదించుటకు జర్మనులు గొప్పయత్నములు గావించిరి. కాని పోవియటు సైనికులు కట్టుదిట్టముగా పనిచేసి బలీయమగు తిరుగుదాడులు గావించుటచేత జర్మనుల ప్రయత్నము నెరవేరలేదు. ఒకచోట నొక పెద్ద జర్మను పదాతిదళము, టాంకుదళము రష్యారక్షణశ్రేణులను భేదించి కొంతదూరము చొచ్చుకొనిపోగలిగెను. ఈ సైన్యము నిప్పుడు సోవియటు ప్రధానశ్రేణి సైన్యము వెనుకతట్టున పట్టివేయుచున్నారు.

రెండువేల జర్మనుల నాశము

సోవియట్ న్యూస్ ఏజన్సీ ఈక్రింది విధముగా తెలిపినది:—

డాన్‌నది దాటు ప్రయత్నమున నిరువేల నే ప్రాంతమునుండివచ్చిన 2 వేలమంది జర్మను అధికారులు, సాధారణ సైనికులు మరణించిరి. వీరు 246 ఇన్ ఫెంట్రీడివిజెంటుకు చెందినవారు నది దాటిన రెండుదళములు సోవియటు సైనికులు వారిని చుట్టుముట్టిరి. జర్మనులు నదివైపు పరుగెత్తగా రష్యను టాంకులు వారిపై ఘోరముగా ధాటిచేసినట్లును 26 టాంకులతో సహా నాశము గావించెను. సోవియటు వారికి 2 టాంకులు, 6 గురు మనుష్యులు మాత్రమే నష్టమైరి.

ఈజిప్టు యుద్ధము

(1-వ పేజి తరువాయి)

స్థానమును ఆక్రమించిరి. దానిని బ్రిటిషువారు రక్షించుచుండలేదు. అందువల్ల జర్మనులకు ప్రతిఘటన లేకుండెను. అని రాయిటరు ప్రత్యేకవిలేఖరి శుక్రవారంనాడు తెలిపెను.

అధికార ప్రకటన

ఇవాళటి మధ్యప్రాచ్య అధికారప్రకటన ఇట్లు తెలిపెను:—

"జూలై 10 వేకువజామున మనసేనలు ఉత్తరప్రాంతమున దెబ్బతీసి, ఎల్ అలమీన్ నుండి రైలుమార్గం వెంట పశ్చిమంగా అయిదుమైళ్లదూరం ముందుకు సాగినవి. కొందరు శత్రుసైనికులను ఖయిదీలుగా పట్టుకొనిరి. శత్రువుకు ఇతరవిధంగా జనహాని, నష్టంకలిగించబడెను.

దక్షిణప్రాంతమున తూర్పుగా నడిచిన శత్రుసేనలను మనవాహనులు ఎదిరించి అనేక శత్రుటాంకులను నాశనంచేసినవి. ఎల్ అలమీనుప్రాంత శత్రు శతఘ్ని స్థావరములపై దెబ్బతీయుటకు మనఫైటర్లు గూడ వినియోగింపబడినవి. అనేక శత్రుబాంబర్లు పెద్దజట్లు ఫైటరు రక్షణక్రింద వచ్చినవి. కనీసం ఎనిమిది అక్సిసు ఫైటర్లు కూల్చబడినవి. ఇంకా అనేకములు పాడుచేయబడెను. ఎల్ డాబా ప్రాంతమున శత్రు విమానావతరణస్థానములపై జరుపబడిన దాడులలో కనీసం రెండు శత్రువిమానములు నేలమీద నాశన మొనర్పబడినవి. జూలై 9-10 రాత్రి మన మధ్యరకం బాంబర్లు, నాకావిమానములు అక్సిసునావలపై దెబ్బతీసినవి.

ఒక ఇటాలియను డిస్ట్రాయరుకు రెండు బాంబులు తగిలినవి. మరొక 5 వేల టన్నుల శత్రు వర్తకనౌకకు మరిరెండు బాంబులు తగిలినవి. జూలై 9 మధ్యాహ్నం, నిన్న మాల్టా మీద శత్రువిమానాలు విస్తారంగా దాడులు జరిపినవి. మనఫైటర్లు 19 శత్రువిమానాలను కూల్చినవి. పైతెలిపిన అన్ని చర్యలకువెళ్లిన నౌకలలో మనవిమానాలు 13 తిరిగిరాలేదు."

12 జర్మన్ సైన్యవాహక విమానములకు దెబ్బ

శనివారం ఉదయం ఉత్తరాఫ్రికా కోస్తా ప్రాంతమున బలమైన రక్షణక్రింద వచ్చుచుండిన జర్మనుసైన్యవాహకవిమానములు పెద్దజట్లును బోఫైటర్లు అడ్డగించి, అందులో 12 టిని కూల్చినవి. లేదా పాడుచేసినవి. బోఫైటర్లు చెక్కుచెదరలేదు. వాటి నాయకుడైన ఆర్జెను స్వయంగా ఒక జంకరు 52 ను (జర్మను సైన్యవాహక విమానము) కూల్చెను. అతడుపోరాటమునువర్ణిస్తూ, మేము 2 జంకరు 52 లను నాశనంచేసినామని అంటున్నా, మరిమూడు ఇంజనులు తగులబడుతూ సముద్రంవైపునకు వెళ్లుచుండినవి. మరి ఎనిమిది చాలా చెడిపోయినవి, అని చెప్పెను.

ఆస్ట్రేలియనులు యుద్ధములో పాల్గొనుచున్నారు

కాన్బెరా, జూలై 11:—

ఆస్ట్రేలియను ఇంపీరియల్ ఫోర్సుకు చెంది, మధ్యప్రాచ్యమున నున్న ఆస్ట్రేలియను సైనికులు ఇప్పుడు జెనరల్ ఆకిన్లెకు నాయకత్వమున యుద్ధమున చురుకుగా పాల్గొనుచున్నారని ప్రధాని కర్టిను గారు ఇవాళ తెలిపిరి. పూర్వం యుద్ధాలతర్వాత కొంతవిశ్రాంతి పుచ్చుకొని, వారు బాగా తరిఫీదు పొంది ఇప్పుడు బాగాయున్నారు. జూలై 7-8 రాత్రిన ఆస్ట్రేలియను గస్తీదళములు శత్రువుకు చెందిన నాలుగు 50 మిలిమిటర్ల ఫిరంగులను, ఒక 25 పౌండరు ఫిరంగిని, నాలుగు ఫిరంగిశకటములను, ఒక సైన్యవాహకమును, ఒక బెన్ కారియర్‌ను నాశనంచేసి తొమ్మిదిమందిని ఖైదీలుగా పట్టుకొనిరి. ఒక ఆస్ట్రేలియనుసైనికుడు కనిపించుట లేదు. ఆరుమందికి స్వల్పగాయములైనవి, అని జెనరల్ బ్లామీకి ఘోషట్టా వచ్చినదని కర్టిను గారు చెప్పిరి.

రష్యా బలాభివృద్ధి

న్యూయార్కు టైమ్సు వ్యాఖ్య

రష్యా యుద్ధము విషయమైన్యూయార్కు టైమ్సు పత్రిక యిట్లు వ్రాయుచున్నది.

గత సంవత్సరము జూలైమాసములో జర్మనీవారు గావించిన ప్రకటనలనుతిలకించుచో అప్పుడు యుద్ధ మెట్లుండెనో యిప్పుడెట్లున్నదో స్పష్టముకాగలదు. అప్పటి పోటుకంటె యిప్పటిపోటు పరిమితమైనది. అనగా జర్మను ప్రకటనల ఉద్ధృతి తగ్గినది. రష్యాలో జరిగిన ఒక సంవత్సరము యుద్ధములో జర్మను సైనికులపైబము తగ్గినది. ఒక సంవత్సరము క్రింద స్థితిగతులు చాల అయోమయముగాను నిరుత్సాహకరముగా నుండెను. రష్యా సైన్యమును నాశముగావించితిమని జర్మనీవారు ప్రకటించుకొనుచుండిరి. తాము నాశముచేసితిమని చెప్పు రష్యాసేన ప్రతి అంగుళమునకై జర్మనులతో ఘోరముగా పోరాడుచున్నారు. ఈ విషయము మనకు ధైర్యము, ఆశకలిగింపగలదు.

పట్నంలో పరిస్థితులను చక్కజెయ్యాలి

మేయరు రక్షణసంఘ తీర్మానాలు

సివిల్ డిఫెన్సు కమిషనరు వింతసమాధానం

మదరాసు, జూలయి 12:—

'మిలిటరీ బందోబస్తు యెంతఅవసరమో, పౌరరక్షణగూడా అంతే అవసరం' అని నిన్నసాయంత్రం రిపన్ భవనంలో జరిగిన మేయరు రక్షణసంఘంలో మేయరు విన్రయ్యచెట్టిగారు చెప్పారు.

నగరంస్థితి నానాటికి అధ్వాన్నమౌతోందనీ, ప్రభుత్వం ఇందుకు వెంటనే తగినచర్య గైకొనవలెననీ, ప్రజాప్రతినిధిప్రభుత్వం లేనిచోటి బాగా కనిపిస్తోందనీ, పౌరులు పౌరరక్షణలో తగుఉత్సాహం కనపరచి పనిచెయ్యటానికి వీలుండవలెననీ, బియ్యపుస్థితి సంతృప్తికరంగా ఉందని భారతప్రభుత్వం అంటున్నా చాలింది లేంది ఎల్లాబాధపడుతోంది ప్రజలకు తెలుపునన్నారు. కట్టెల ఇబ్బందినిగూర్చిగూడా మేయరు చెప్పారు హమీద్ ఖాన్, రామచంద్రశాస్త్రి గారలు ప్రజల అవసరాలను చెప్పారు.

ప్రభుత్వం విధించిన ధరలకుమించి కట్టెలకు హెచ్చుధర లిచ్చి మిలిటరీ అధికారులు కట్టెలన్నీ పట్టుకుపోవటంవల్ల ఈ కరువు వచ్చిందని కన్నప్పర్ అన్నారు.

సివిలు డిఫెన్సు కమిషనరు సమాధానం

సివిల్ డిఫెన్సు కమిషనరు మారిస్ గారు విమర్శలకు సమాధాన మిస్తూ అంతులేకుండా మద్రాసుకు సరఫరాలుచూస్తూ ఉండటమే ప్రభుత్వపుపని గాదనీ, అవసరపరిస్థితులలో టి. యు. సి. ఎస్. తోడ్పడవలసి ఉన్నదని, సరకులవర్తకులు గిలువచెయ్యటానికి భాగ్యవంతులు తోడ్పడుతున్నారని అన్నారు భారతప్రభుత్వం సగంసష్టయి తగ్గించటంవల్ల కిరసనాయిలు కరవు తప్పనిసరి అన్నారు మిలిటరివాళ్లకు, పౌరులకు ఆహారపదార్థాలు కొనుక్కోవటంలో చెప్పినంత పోటీ లేదు అన్నారు.

వెంకటాచలం చెట్టిగారు అన్నివస్తువుల మీద ప్రభుత్వం ధరలుసమంగా కంట్రోలు చెయ్యటం లేదన్నారు.

తీర్మానాలు

శ్రీ చంగల్వరాయన్ గారు క్రిందితీర్మానం ప్రతిపాదించారు:— "పట్నంలో పౌరరక్షణకు తగిన ఏర్పాటులు చెయ్యబడలేదని ఈ కమిటీవారు గట్టిగా అభిప్రాయపడుచున్నారు. చేసినంతవరకైనా ప్రజలలో విశ్వాసం పూర్తిగా నాటుకొన్నట్లు లేదు." పౌరరక్షణకార్యాలన్నిటినీ మేయరు రక్షణసంఘానికి ఇతర అధికారేతరసంఘాలకు వప్పగించినట్లయితే దీనికి ప్రతిక్రియగా భావిస్తున్నారు. బియ్యం, కట్టెలు, కిరసనాయిలు మొదలయిన వస్తువులు తగినంత దొరికేట్లు ప్రభుత్వము లభచేయించాలి. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

కట్టెలు సరిగా నిర్ణీతధరలకు పట్టములో 40 డివిజన్లలో దొరికే ఏర్పాట్లు చెయ్యాలని ఇంకోతీర్మానము చేశారు.

15 వ తేదీ విమానదాడి ప్రాక్టీసు

మదరాసు, జూలై 11:—

మదరాసులో 15 వ తేదీఅర్ధరాత్రి 12 గంటల నుండి మధ్యాహ్నము 12 గంటల లోపు ఒక ½ గంటల విమానదాడి ప్రాక్టీసు జరుగుతుందని కంట్రోలరు ప్రకటిస్తున్నారు

క్రీ. శే.

తూనుగుంట్ల నాగరత్నంగారు

గుంటూరు, జూలై 11:—

గుంటూరు వైశ్యప్రముఖులలో ముఖ్యుడగు శ్రీయుత తూనుగుంట్ల నాగరత్నంగారు నిన్నమధ్యాహ్నము 3-30 గంటలకు రాజమండ్రిబాధతో దివంగతులైరని వ్రాయుటకు చింతిల్లుచున్నాము. వీరికి 50 సంవత్సరముల వయస్సు.

వీరు గుంటూరు మద్రాసు సేలంలు డైరెక్టరు, కన్యకాపరమేశ్వరి దేవాలయపు సర్వకర్త. గౌరవ ఫ. బెంచిమేజస్ట్రేటు. జిల్లా యుద్ధపుకమిటీలో సభ్యుడు. మాజీ పురపాలక సంఘసభ్యుడు.

మరియు యితడు పొగాకువ్యాపారము చేయు వైశ్యులలో గొప్పవారు. లండను, జపాను మొదలగు పాశ్చాత్యదేశములకు గుంటూరునుండి పొగాకుపంపి, వ్యాపారము సలుపువారు.

ఆర్యవైశ్యసంఘములలో గొప్ప పదవి పొంది, ఆసంఘమునకు నిరంతర సేవజేయువారు. వీరి మరణమువల్ల, ఆర్యవైశ్యులకు అపారనష్టము. వీరి అకాలమరణమువల్ల వేనకు ఆప్తబంధువులకు, స్నేహితవర్గమును దుఃఖసాగరమునముంచిరి. (స్వ.వి.)

రాయలసీమలో సర్ విజయగారి సంచారము

ఆగస్టు నెల మొదటితేదీనుంచి ప్రారంభమవుతుంది

కాశీ, జూలై 11:—

విజయనగరమహారాజకుమార్ సర్ విజయగారిట్లు ప్రకటించుచున్నారు:—

"రాయలసీమలో నేను సంచారము చేస్తానని యిదివరకు వాగ్దానముచేశాను. ఆవాగ్దానమును నెరవేర్చవలెననిన్నీ రాయలసీమలో ఆంధ్రులు నందరినీ కలుసుకోవలెననిన్నీ నేను ముఖ్యముగా కోరుకున్నాను. దీనినిసరించి నేను యం. అనంతశయనం, కల్లూరి సుబ్బారావు, కోటిరెడ్డి, పి వేంకటసుబ్బారావు గార్ల కిదివరకే వ్రాశాను. ఆగస్టు నెలలో మీరు సంచారమును ప్రారంభించగోరుతాము అని వీరిప్పుడు నాకు వ్రాశారు. ఆగస్టునెల మొదటితేదీనుంచి రాయలసీమలో నా సంచారము ప్రారంభమవుతుందని మీరు వెంటనే ప్రకటించవలెనని నేను వారికి తంతి వార్తనుపంపాను. జగన్మాత అనుగ్రహించినయెడల నేను నా వాగ్దానమును పూర్తి చేయగలనుతానని నమ్ముతున్నాను."

నెల్లూరుజిల్లా రాజకీయమహాసభ

జూలై 19 జరుగుతుంది

నెల్లూరు, జూలై 11:—

నెల్లూరుజిల్లా రాజకీయ మహాసభ కొన్ని అసందర్భములవల్ల తే 17-7-42 కు బదులు వెంకటగిరిలో తే 19-7-42 ది ఆదివారము నాడు జరుగనుంది. ఆంధ్రకేసరి టి. ప్రకాశం పంతులవారు అధ్యక్షుత వహింతురు. శ్రీ దండు నారాయణరాజు గారు సభను ప్రారంభించెదరు. (స్వ. వి.)

ఏ తెగవారినిగాని నిరసించరాదు

రూజ్వెల్టు విన్నపం

వాషింగ్టను, జూలై 11:—

ఇవాళరాత్రి రూజ్వెల్టు అధ్యక్షుడు జాతీయ ప్రసారసమితిద్వారా, ఏ ప్రత్యేకతెగవారినిగాని, తరగతివారిని గాని నిరసించటం యుద్ధయత్నాలకు నుంచిదికాదు అని చెప్పాడు. ఒకడు పరాయిదేశస్థుడైనంత మాత్రానగాని, పూర్వం పరదేశవాసి అయినాడని గాని ఉద్యోగాలివ్వకుండా ఉండరాదన్నారు.

EDUCATIONAL

విజ్ఞానకళాశాల-నిడదవోలు

బెనారసు అడ్మిషన్ (మెట్రిక్) పరీక్షకు, ప్రత్యేక శిక్షణ యిచ్చేసంస్థ. కొద్ది సీట్లుమాత్రమే ఉన్నాయి. వెంటనే చేరండి.

కస్తూరి సూర్యప్రకాశరావు,
ప్రిన్సిపాల్.

ఉచితము

రేడియం బంగారంతో తయారుచేయబడిన ఆభరణములను అమ్ముటకు, అన్నిచోట్ల ఏజంట్లు కావలెను. 6 తు॥ రేడియం బంగారము, ఒక జతపతకములు, ఒక జతగాజులు, ఒక జత ఉంగరములు గల శాంపిలు సెట్టును కోరువారు ప్యాకింగుకు, పోస్టేజికి అ. 9/- పోస్టేజి స్టాంపులుగాగాని లేక యం. ఒ. గాగాని పంపుకొనిన పంపబడును. (2-94)

ALLIED TRADERS,
P. Box No, 261, LAHORE.

రోజాపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 15 తు॥ డబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0.

పి. శి. ఏ. అండు కంపెని, No. 2.
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గర్భనోల్ (రిజిష్టర్డు)

గర్భాశయ సంబంధమైన జబ్బులన్నిటికి శ్రేష్టమైన ఔషధము. వేలకొలది డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును కృప్తి గలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీనినుణమును తెలుసుకొందురు. కెమిస్టు లందరివద్ద దొరకును.

విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA PHARMACY, TRICHUR.

లాక్సిల్



అందరు వాడుటకు చాలా లేట్‌వలె నుండి మంచి రుచి గల విరేచనకారి బిళ్లలు.

BENGAL CHEMICAL,
Calcutta : : Bombay.

మద్రాసు యేజంట్లు :
ఎన్. దేశాయ్ గౌండర్ అండ్ కో., 17, టేలర్సురోడు, కీల్పాక్, మద్రాసు.

పాదములకొరకు పైటమిన్



మా పాదరక్షలు మీ పాదములకు శ్రేష్టమైన విటమిన్ ఆహారమును చేకూర్చి, వాటికి మంచి శక్తినిచ్చును.



పై భాగము ప్లేక్, స్యూడ్, కాంబినేషను, గోరువన్నె, తెలుపు రంగులలో దొరకును.

జపనులాకు హీల్, కబ్బరు హీల్‌గల సుఖకరమైన దర్జపు పాదరక్షలు.

Bata

ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

జూలైనెల 13 వ తేదీ మొదలు 19 వ తేదీ వరకు వారఫలితాలు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాఖుర్తుల ననుసరించి ఫలితములు మారనగునుగాన ప్రమాణములుగ నెంచరాదు]

ధరలు

పట్టు, ఉన్ని, ప్రత్తి, (బ్రోచి)

పట్టు నిలచియుండును. ఉన్ని 15 వరకు క్రమీణా కొంచెము హెచ్చి తరువాత నిలచియుండును. ప్రత్తి (బ్రోచి, జూలై, ఆగస్టు 1942) ధరలు ఈవారములో కొంతప్రోత్సాహకరముగ యుండును. క్రమీణా ధర హెచ్చును. పై వారపు వ్యాపారము వారము కన్న ఉద్రేకముతో కూడియుండుటకు వీలుకలదు. పై వారపు ప్రత్తిధరలు గమనించిన సహాయకారిగా యుండును 13, 17, 18 తేదీలు ముగింపుధర హెచ్చుగా యుండును.

బంగారు - వెండి

చలామణి క్రిందటివారముకన్న ప్రోత్సాహకరముగా యుండును.

వాటాలు

క్రమీణా నెమ్మదిగా చలామణి హెచ్చును.

ధాన్యములు-ఆహారవస్తువులు

పొల్లుధాన్యములను పరి, గోధుమలు కొంచెము హెచ్చును. నూనెవస్తువులు (ధాన్యములు) క్రమీణా 2½% మొ. 5% వరకు హెచ్చును. కారపువస్తువులు, మధురాహారములు నిలచియుండును. పసపు క్రమీణా హెచ్చును.

వర్షము

దత్తమండలములలో గాలివలన మేఘములు చెదరి స్వల్పముగ వర్షించును.

లగ్నఫలవంటు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో ముఖ్యగ్రహసంచారం కొన్నిమాసముల కష్టసుఖములకు మార్గదర్శి అవుతుంది. గమనించండి.

కుటుంబస్థితి సామాన్యంగా యుండును. వృత్తివ్యాపారాలను జాగ్రత్తగ జరుపవలయుంటుంది. బాకీదారులు ఒత్తిడి కలిగిస్తారు శరీరసౌఖ్యం తగ్గుతుంది. మిత్రులు అన్యథా తలుస్తారు. చరాస్తిపరిష్కారం కొంత అనుకూలం.

వృషభం

[కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు]

లగ్నములో శని తాత్కాలిక అలజడిని కలిగించినా భాగ్య రాజ్యాధిపతి అవడంచేత క్రమీణా లాభిస్తాడు. ముఖ్య శుభగ్రహబలం కుటుంబంలో మీ భాగ్యభాగ్యాన్ని సూచిస్తున్నది. అవకాశం విడువకండి. శ్రమకు లక్ష్యం చేయవద్దు. వృత్తివ్యాపారాల్లో క్రమీణా మేలు కలుగుతుంది. శత్రువు లొంగుతాడు. నైపుణ్యంతో అన్నిరంగాల్లో పేరు ప్రతిష్టలు కలుగుతవి.

16, 17 తల్లికి అనారోగ్యం. సౌఖ్యభంగం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో లగ్నంలో శుభగ్రహబలం ఎక్కువ అయినా, ఆర్థికస్థితి ప్రోత్సాహకరంగా యుండేసూచన లేమీలేవు. తాత్కాలికముగా ఏదోవిధంగా సర్దుబాటు చేసుకోకలుగుతారు. మీసలహావల్ల ఇతరులు మేలు పొందకలుగుతారు. సారస్వతశ్రమ కొంత లాభకరం. ప్రయాణం సాగదు. స్పెక్యులేషన్ కొంత లాభిస్తుంది.

18 సౌఖ్యహాని, యత్నభంగం, ధనవ్యయం.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి ఆశ్లేష)

ఈవారంలో మీలగ్నవ్యయంలో శుభగ్రహబలం హెచ్చినా ముఖ్య కార్యక్రమాన్ని పైపుణ్యంతో సాధించకలుగుతారు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఎక్కువగా సాగుతవి. ఖర్చు హెచ్చినా సుఖంగా కాలం గడుస్తుంది. బందువులువస్తారు. వృత్తివ్యాపారాలు ఉత్సాహంతో చేయకలుగుతారు. స్పెక్యులేషన్ వద్దు.

15 శుభచింత 17 విచారము 19 యత్నలాభం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో మీగ్రహం బలప్రోత్సాహకరంగానే యుంటుంది. ఆరోగ్యం బాగయుంటుంది. ఆర్థికస్థితి క్రిందటివారంకన్న మేలుగా యుంటుంది. వృత్తివ్యాపారాలను ఉత్సాహంతో జరుపుతారు. స్థిరాస్థిపరిష్కారం, సోదరులతో విభాగం 15 16 లలో అనుకూలంకాదు. ఆధ్యాత్మిక విచారం, భక్తి హెచ్చుతవి. ప్రయాణంవల్ల అనవసరఖర్చు హెచ్చవచ్చు.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు హస్త, చిత్త 1 2 పాదాలు.)

ఈ వారంలో 16 నుంచి ముఖ్యశుభగ్రహబలం రాజ్యంలో యుండడం గమనించదగినది. వివిధ పవిత్రకార్యములనుగురించి మనసా చర్చించుతారు. వృత్తి, వ్యాపారములయందు ఓర్పు, నైపుణ్యం, కార్యదీక్ష మీపురోగమనమార్గాన్ని శుభ్రంగా యుంచుతవి. ప్రయాణం 17 దాకా సాగదు. స్పెక్యులేషన్ మీకు సరిపడదు.

14,15 యత్నలాభము. 17 ఖర్చు హెచ్చు 19 శుభచింత.

తుల

(చిత్త, 3, 4 పాదాలు; స్వాతి; విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ లగ్నభాగ్యాధిపతులు భాగ్యంలో చేరడంవల్ల, ముఖ్యగ్రహబలం అనుకూలంగా యుండడంవల్లనూ కుటుంబ, వృత్తి, పరిష్కారాల్లో అనేక చిక్కు సమస్యలను నైపుణ్యంతో విడదీయకలుగుతారు ఉన్నతోద్దేశ్యాలు కలుగుతవి. భార్యకిరోగ్యం కలుగుతుంది. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

14, 17, 19 లలో నూతనయత్నం వలన లాభకరం.

వృశ్చికం

(విశాఖ 4 పాదం. అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారం మధ్యనుండీ మీ పరిస్థితులలో కొంత మార్పులకు అవకాశం కలుగుతుంది. భార్యకు స్వల్ప అనారోగ్యం, లేక కుటుంబంలో అభిప్రాయభేదం, ఉద్యోగవృత్తులయందు మనసు నిలువకయుండడం, మిత్రులతో తగాదాలకు వీలున్నది. ప్రయత్నం మీద ఉత్సాహపరిష్కారం ! కొంత లాభిస్తుంది. ప్రయాణం సుఖకరంకాదు స్పెక్యులేషన్ కొంత లాభకరం.

17,18 యత్నలాభం ధైర్యప్రకటన 19 శ్రమ

ధనుస్సు

[మూల,పూర్వాషాఢ,ఉత్తరాషాఢ1పాదం]

ఈ వారంలో కొంత అనారోగ్యానికీ, అసౌఖ్యానికి వీలున్నా, ముఖ్యంగా లన్నిటిలో మీదే పైచేయి. పెద్ద పెట్టుబడుల వ్యాపారంలో ఎక్కువలాభానికి అవకాశం ఉన్నది. ప్రయాణంవల్ల మేలు కలుగుతుంది. మీవ్యూహం శత్రువులకు భేద్యం. రాజకీయంలో పేరు హెచ్చుతుంది. భార్యా బిడ్డలవల్ల సౌఖ్యం, మిత్రులవల్ల ఆనందము కలుగును.

16 అనారోగ్యం. 19 శుభవార్త, సంతోషం.

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1 2 పాదాలు)

ఈవారంలో 17నుండియూ ముఖ్యంగా లన్నిటిలో జాగ్రత్త అవసరం. ఆరోగ్యం బాగానే యుంటుంది. వ్యాపారంలో తొందరవల్ల లాభంతగ్గవచ్చు భార్యాబిడ్డల ఆరోగ్యం సంతృప్తికరంగాయుండదు. కొన్ని సంగతులనుగూర్చి దూరాలకుపరిగణతారు ప్రయాణం 15-16 లో కొంత మేలు కలిగిస్తుంది. స్పెక్యులేషనువద్దు. 17అనారోగ్యం. ఖర్చు 19 మిత్రులతో వివాదం.

కుంభం

(ధనిష్ఠ 3 4 పాదాలు, శతభిషం పూర్వాభాద్ర 1 2 3 పాదములు)

లగ్నాధిపతి చతుర్థంలో శుభగ్రహాలు పంచమంలో గ్రహములు 6వ ఇంట్లో. ఈ గ్రహబలం ఈ వారంలో 16 నుండి మీ పరిస్థితులలో అనుకూల మార్పులను సూచిస్తుయున్నవి. ముఖ్యంగా లన్నిటిలోకూడా మేలుకలుగుతుంది. ధైర్యంతో యత్నకార్యాలను సాధిస్తారు. సంఘంలో గౌరవం హెచ్చుతుంది. ఉద్యోగవృత్తులు ఉత్సాహంతో సాగిస్తారు.

స్పెక్యులేషన్, ప్రయాణం అనుకూలంగా జరుగవు.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం. ఉత్తరాభాద్ర, రేవతి.)

ఈవారంలో గ్రహసంచలనం మీకు అనుకూలంగా యున్నట్లు కాన్పించదు. బిడ్డలకు అనారోగ్యం, ముఖ్యంగా లన్నిటిలో పోరబాటు మిత్రులతో వివాదానికే వీలున్నది. యత్నకార్యాలు శ్రమమీద కాని సాగవు. ధైర్యం తగ్గియుంటారు. ప్రయాణం సౌఖ్యకరంగా కాదు. స్పెక్యులేషన్ కొంత లాభకరం. నూతనయత్నానికీ, ముఖ్య కార్యముగింపుకూ 13, 14, 19 కొంత అనుకూలం

తమాషా—ఖులాసా!

భావసంచారి

అగ్నిహోత్రసాక్షిగా ఒక అమ్మాయిని ఒక అబ్బాయికి యిచ్చి పెళ్లిచేసిన తర్వాత కష్టమో సుఖమో ఆ పిల్ల ఆ పెనిమిటితోనే కాపురం చెయ్యవలెనని మన సంఘం నిబంధించింది. హిందూసంఘంలో ఇది చాలా కఠినమైన కట్టుబాటు అని యీరోజున సంఘసంస్కర్తలు ఆక్షేపిస్తున్నారు. చాలా శ్రేయస్కరమైన కట్టుబాటు అని పూర్వాచార కర్మిష్ఠులు ప్రశంసిస్తున్నారు. కాని యీ వివాదంలో అటు వాదించినా, ఇటు వాదించినా, మొగవాళ్లే ఎక్కువగా వాదిస్తున్నారు. ఈ అగ్నిహోత్ర సంబంధమైన అవిచ్ఛిన్న దాంపత్యంలో, మొగవాడ ఒక్క భార్యతోనే యావజ్జీవం, కష్టమో సుఖమో కట్లు మూసికొని కాలక్షేపంచేయవలసినఅగత్యంలేదు. స్త్రీమాత్రమే అవిచ్ఛిన్న దాంపత్యానుబంధం నిర్బంధవిధిగా శిరసావహించవలసినదై యుంటున్నది. ఇదే అన్యాయం అని అభినవసంఘసంస్కర్తలు వాదిస్తున్నారు. కనుక భర్తకు ఉన్న స్వాతంత్ర్యం భార్యకుకూడా ఉండవలెనన్నారు. అయితే ఒక ధర్మసందేహం కలిగింది. భర్తయైనవాడు అగ్నిహోత్రసాక్షిగా వివాహమాడిన భార్యను విడిచిపెట్టకుండానే విడిచిపెట్టిన నవసరం లేకుండానే మరొక భార్యను, ఇంకొకభార్యను వివాహమాడి, తన సహపత్నులను పోషించి భరించుటకు స్వాతంత్ర్యం కలిగి ఉన్నాడుగదా! అదేవిధంగా సమానస్వాతంత్ర్యం స్త్రీకికూడా ఉండవలెనంటే, ఒకభార్య తాను అగ్నిహోత్రసాక్షిగా వివాహమాడిన భర్తను విడిచిపెట్టకుండా, విడిచిపెట్టవలసిన అగత్యలేకుండా, మరొకభర్తనూ, ఇంకొకభర్తనూ వివాహమాడి తన సహపతులతో తాను కాపురం చేయుటకు హక్కుస్వాతంత్ర్యం కలిగి ఉండాలి. భర్తతో సమానస్వాతంత్ర్యం భార్యకుకూడా ఉండవలెనంటే ఆప్రకారంగా ఉండాలి. కాని ఆప్రకారంగా సంసారచక్రం సాగుతుందా సాగదా అనేది వేరే విషయం. సమాన స్వాతంత్ర్యం అనగా ఆవిధంగా ఉండవలెనా అక్కరలేదా? ఆ విషయాన్ని ముందు ఆలోచించి జవాబు చెప్పండి. శ్రీమతి ద్రౌపదీదేవి లాగున సమర్థురాలైన స్త్రీ ఎవరైనా సహపతులను సమానంగా సంబాళించుకో గలిగినట్లయితే, అటువంటి స్త్రీకి అటువంటి హక్కు స్వాతంత్ర్యం ఉండవలెనా? అక్కరలేదా? కాని, అటువంటి సమర్థతగల స్త్రీలు లేకపోవడంచేత స్త్రీ స్వాతంత్ర్యప్రియులగు మహిళాసంఘ నాయకులు చెప్పేది ఏమిటంటే, "మా స్త్రీలకు అటువంటి మేస్త్రీ కావలెననే కోరిక లేదు. అటువంటిస్వాతంత్ర్యం మాకు అక్కరలేదు. కనుక మాకులేని స్వాతంత్ర్యం పురుషులకు నూ ఉండకూడదు. ఎందువల్లననగా, ఉభయులకూ స్వాతంత్ర్యం సమానంగానే ఉండాలిగనుక-" కాబట్టి ఇందువల్ల తెక్కతేలిన సారాంశమేమిటంటే, స్త్రీలతో సమానమైన స్వాతంత్ర్యమే పురుషులకు ఉండాలిగాని,—పురుషులతో సమానమైన స్వాతంత్ర్యం స్త్రీలకు ఉండుటకు వీలులేదు.

పునర్వివాహ విషయంలో, పురుషుడు ఒకభార్య పోతే తిరిగి వివాహం చేసుకున్నవిధంగానే, స్త్రీకూడా భర్త చనిపోతే మరొకభర్తను వివాహం చేసికోవచ్చునని చెప్పి సంఘసంస్కర్తలు నిర్ణయించి స్త్రీకి పునర్వివాహ స్వాతంత్ర్యం కలుగజేసారు. ఈ విధంగా హిందూధర్మశాస్త్ర నిబంధనలను సవరించినప్పుడు, మరొక సంస్కారం సాహిత్యప్రపంచంలో కూడా అమలులోనికి తీసికొనిరావలసినదని మొన్ననీ మధ్య మా చిత్రవాడలో జరిగిన అపూర్వ భావకవుల మహాసభలో గొప్ప ఆందోళన సాగించారు. భావనారాయణకవిగారే ఆ సభలో ఈవిషయమైన తీర్మానమొకటి ప్రతిపాదించి చాలా తీవ్రంగా రోషావేశంతో వాదించారు. "నేనెంతోకష్టపడి కనిపెంచిన కోమల కావ్యకన్యకను, అల్లారుముద్దుగా అచ్చుఖర్చుల నిమిత్తమై వెయ్యిన్నూట పదహార్లు పుచ్చుకొని ఒక శ్రీమంతునకు అంకితమిచ్చి అతనికే ఆ కావ్యకన్యమ సమర్పించి, కృతిభర్తగా చేశాను. అతడు నాకావ్యకన్యకను స్వీకరించిన సంవత్సరకాలంలోనే స్వర్గస్థుడైనాడు. ఇప్పుడు కావ్యకన్య శాశ్వతనిర్బంధవైధవ్యం అనుభవించవలసినదేనా? నా కావ్యకన్యకను ఇప్పుడు నేను తిరిగి మరొకనికిచ్చి కృతిసమర్పణం మరొకనికిచేసి దాని వైధవ్యమును తొలగించి మరొక కృతిభర్తను సమకూర్చుటకు మన హిందూ సాహిత్యసంఘము ఎందుచేత అంగీకరించదు? ఇటువంటి క్రూరకఠిన సాహిత్యసంఘ నిబంధనలను నేను సహింపజాలను. అక్రమమైనదానిని అతిక్రమించి తీరవలెను" అని భావనారాయణ కవిగారు గట్టిపట్టుదలతో వాదించారు. సభలోని నవ్యసాహిత్య సంస్కారప్రియులు యీ హేమవాదమునకు ఎదురీదలేకపోయినారు. కృతిసమర్పణ అగ్నిహోత్రసాక్షిగా చేసేది కాదు గనుక, కావ్యకన్యకకు నిర్బంధవైధవ్యం శాసించ నక్కరలేదని సభలోని సనాతనిష్టులు కూడా సమ్మతించారు. సరాంకితం చేయకుండా భగవంతునకే అంకితం చేయకూడదా? అని కొందరు ప్రశ్నించారు. స్వామికి సమర్పించిన దేవదాసీల గతి సంఘంలో ఎట్లా ఏవిధంగా పరిణమించిందో కండ్లారచూస్తూ, మన కావ్యకన్యకలను ఆ దేవుళ్ల కర్పించడం న్యాయమేనా? అని మరొక నవ్య యౌవనకవి ప్రశ్నించాడు. ఈవిధంగా రాద్ధాంత సిద్ధాంతముల సభలో జరిగినప్పిమ్మట, మా ప్రకాశరావు కనకతోచిన రాజీపద్ధతి యోచించి సభలో చెప్పాడు "ఈ నవ్యసాహిత్య ప్రపంచంలో కొన్నిసందర్భములందు ఏ కావ్యకన్యక ఎవరికి పుట్టినదో, ఎవరు దానికి తండ్రియో నిర్ణయించడానికి వీలులేకుండా ఉంది. మొన్ననీ మధ్య ఇద్దరు సోదరకవులు కలిసి ఒక కావ్యాన్ని సృష్టిచేశారు. ఇద్దరు బావమరదులగు కవులు కలిసి ఒక్కటే కావ్య కన్యక కలిగింది ఇటీవల మన చిత్రవాడలో. ఇద్దరు మిత్రకవులు సమానకర్తృత్వంగల మరొక కావ్యకన్యకకూడా మొన్ననీమధ్య జెలిసింది. ఇటువంటి బీజసాంకర్యముగల కావ్యకన్యకలు అంతకంతకు మన సాహిత్యప్రపంచంలో యెక్కువైనాయి. ఇటువంటి సాంకర్యదోషంఅనో పిస్తున్నామా లేదా? కాని, నిజంగా జంటకవులనేవాళ్లు ఉండకూడదని నేను వాదించను. జంటకవులుగా ఉన్నప్పటికీ, ఆ జంటకవులు మిథునకవులుగా ఉండవచ్చును. భార్యయున్నూ, భర్తయున్నూ కలిసి సమాన పండితులై ఒక కావ్యకన్యకను సృష్టిచేస్తే తప్పులేదు. అందులో అసహజమైన పద్ధతి లేదు. అటువంటి మిథునకవుల కావ్య సంతానమే కలకాలమువృద్ధి కాగలదు. కాని, మనసవ్యసాహిత్య ప్రపంచంలో ఇటీవల బయలుదేరిన జంటకవులు అటువంటివారు కారు. ఒక్కడే కవి ఏకాకిగా కావ్యసంతానం పొందలేనప్పుడు, జంటకవులే ఉండవలెను. కాని, సహజ సహకారంలేని కావ్యసంతానం బయలుదేరింది. ఇటువంటి పరిస్థితులలో కృతిభర్తలుకూడా జంటలుగా ఉండవచ్చు. జట్లుగా ఉండవచ్చు. మొదటి ముద్రణమునకొక కృతిభర్తయున్నూ, కావ్యముయొక్క ద్వితీయ ముద్రణమున కింకొక కృతిభర్తయున్నూ ఉండేటట్లు నిర్ణయించినా యీ నవ్యకవులను వెలివేయ గలవా? ఆ నవ్యసాహిత్యానికి నియమ నిబంధనలతో పనిలేదు. ఈ కావ్యకన్యకల వివాహాలు కంట్రాక్టు వివాహాలుగా చేస్తే వద్దనేవాడు లేడు. కావ్యానికి ఉండవలసిన కళ వస్తుతః దానిలో లేనప్పుడు దానికెందరు మంగళసూత్రాలు కట్టినా ప్రయోజనం లేదు. ప్రమాదం లేదు అసలు కళలేనికావ్యానికి పెద్దలచేత పీఠికలు వ్రాయించినా, దానికి పెద్దపీట ఎవరూ వెయ్యరు. గ్రంథం బరువుగా ఉన్నదని గుర్తిస్తారేమో యిప్పుడు. కనుక నవ్యసాహిత్య కావ్యకన్యలకు పునర్వివాహములు చేయవచ్చునని నేనే నాఅభిప్రాయము" అని ప్రకాశరావు తన ఉపన్యాసం ముగించాడు. సభవారందరూ భావనారాయణ కవిగారి తీర్మానమును ఏకగ్రీవంగా ఆమోదించారు.

అది బంగారుతో సమానమైన విలువ గలది

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి

కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాను."

—కాంగ్రెస్ డెల్హీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహబూబ్‌నగరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్నివిషయములలోను సంతృప్తి పొందుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రింద "దేశ ఉపకారిక్," యిటీవల, పండిట్ తాకూర్‌దత్ శర్మ వైద్యభూషణునకు, ధవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫా హయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణ ప్రకటించెను. ఒక ముసలిగొల్లవాడు క్వల్లాతికొండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పొరబాటున ఒకేసారి పుచ్చుకొనెననియు, దాని ఫలితంగా ఆతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మాజీతో చెప్పెనట. శర్మాజీ ఆ మహాత్ముని దర్శించి సదరు అమోఘమగు ఔషధముయొక్క ప్రక్రియను తెల్సుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి నిరాశజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడిన వ్యాధిపీడితులు తమకు రెండుదినములలోనే సత్ఫల, ఆరోగ్యము చేకూరినదని నిర్ధారణగా తెలియపర్చిరి. ఒక్కవారంలో వారి వర్ష్యస్సుగులాబివర్ణముగా మారెను. మూడు వారములలో తత్ఫలితంయు మారిపోయెను. పూర్తిగా 40 రోజులు సేవించినతర్వాత పూర్తిగా ఆరోగ్యవంతులై తూకము హెచ్చి ఇంద్రియనష్టము, నపుంసకత్వము, బాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము,దగ్గు, కంటిపొర,కొమ్మపక్షిశము,లివర్ అండ్ ప్లీహ్ వ్యాధులు,అతిమూత్రమువైగాలున్నూ స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. ఐ. యస్. ఖు. సూపరింటెండెంటు, పెరియార్‌డాం జాన్‌విల్లా (మద్రాసు) మహాశక్తిదాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదనియు, కే. ఐ. కుమురక్, నోవాస్కోటియా (మలయా) తూకములో 12 పౌలిలు హెచ్చెననియు తెలిపియున్నారు. రంగూన్‌లోని కే. కే. దత్తగారు చరకాల మూలవ్యాధినుండి విముక్తిజెంది 8 పౌలిల తూకము హెచ్చెను. భోపాల్ రాజకుటుంబాల్మాకంద్ యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపెను. గౌతనయందలి డా॥ రామేశ్వర్ డయాల్ వైద్యగారు తమ యీ ఔషధమును 330 మందికి జయప్రదముగా వాడినట్లు తెలిపియున్నారు. బరేలీ యందలి ఆర్. యస్. గారు తనకు అతిమూత్రవ్యాధి నిమ్మళించినదనియు, ఆఫ్రికాలోని. ఆర్. యస్. నందన్ గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదనియు వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు కే. బి. సి. హెచ్. కుషీమహమ్మద్ రాజబహదూర్ ఆఫ్ శాలింపూరి స్టేట్, శెక్రటరీ ఆఫ్ రాజపురం పలాం ఆఫ్ సిలాన్. మైసూరు స్టేటులోని యం. కృష్ణస్వామి, గుంటూరుజిల్లాకోర్టు కే. గోపాలకృష్ణ దూలాలోని డాక్టర్ అభినామ్ చంద్రచక్రవర్తి, బారిసాల్, నలినీకాంత్, ఆయుర్వేదాచార్య, లేడీ డాక్టరు సుశీల, డెక్కాలోని సుందరీదేవీ, మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు. దానిపేరు ప్రక్రియ మాపేరుతో ఇండియా గవర్నమెంటువద్ద రిజిస్టరు కాబడియున్నది.

మహాశక్తిదాత 40 దినములు సేవించవలసినదని మేము అందరికి శిఫార్సు చేయుచున్నాము.

అది తయారుచేయు విధము:— 20 తు॥ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్ల నాభి, 1½ మాష ఎత్తుభీమసేని కర్పూరము కల్పినూరి ఘృతకుమారి రసంలో కల్పి 5 శేర్ల పిడకలతో పుటము వెయ్యవలెను. దానిని ఒక తులం హరితాళవర్కి, 1½ మాష భీమసేని కర్పూరముతో కల్పి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకతులం పద్ధిచేసిన పాదరసము 1½ మాష భీమసేని కర్పూరముచేర్చియు నాల్గవసారి ఒక తు॥ స్వచ్ఛమైన గంధకామ్లసారం 1½ మాష భీమసేని కర్పూరముచేర్చి పుటము వేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు పుటము వేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. ఈ రీతిగా తయారుచేసిన దానికి సమతూకములో ఎండుఖెట్టిన "ఇంద్రబాధు" చేర్చి, దీనినంతయు ఇనుపపెనముమీద కాల్చవలెను. "ఇంద్రబాధు" మసిని తీసివేయవలెను. మందును మెత్తగానూరి దీనినొకకుండలోపెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసములుంచిన పెనుక తీయవలెను. అప్పుడు మందు ఉపయోగమునకు సిద్ధముగా నుండును. మందు బాగా ఎర్రగానుండును. ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధము రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలియగోరువారు రు 0-1-3 పోస్టు బిళ్లలు పంపుడు. ఈఔషధమును మీరు స్వయముగా తయారుచేసికొనజాలనిచో దినువఱ్ఱ సుసువ్రాసి తెప్పించుకొనవచ్చును. 80 మోతాదులు (40 రోజులకు) రు 6-12-0 (ప్యాకింగు పోస్టేజిచేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరుద్వారాగాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)

our Branches: H O. Shahjahanpore,
1. Sirki Mohal, Cawnpore
2. Khari Baoli Delhi
3. Dashaswamedh Road, Benares.

పైనగరములలోనివారు ఆయా బ్రాంచిలందు మందును కొనవచ్చును.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

విదేశధరలు

లండను మారకము

లండను, జూలై 11:—

	తంతెమీద	కడపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు		4.02-1/2	4.02-1/2
,,		4.03½	4.03½
,, మాడ్రిడ్		40.5	40.5
,, మాంట్రియల్		4.43/4.47	4.43/4.47
,, బరక్		17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)		1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)		1/6-1/32	1/6-1/32

న్యూయార్కు— దూది

న్యూయార్కు, జూలై 11:—

	శుక్రవారము క్లోజింగు	శనివారము క్లోజింగు
జూలై	18.96/18.96	19.12/19.12
అక్టోబరు	19.33/19.34	19.44/19.44
డిసెంబరు	19.40/19.41	19.51/19.53
జనవరి	19.39/19.40	19.54/19.54
మార్చి	19.47/19.49	19.60/19.60
మే	19.53/19.53	19.65/19.65

మధ్యరకము హాజరు 20.70 20.82

October (Highest) 19.44 at 12.00
,, (Lowest) 19.29 at 10.00

న్యూయార్కు— మారకం

న్యూయార్కు, జూలై 11:—

పనుకటి ముగింపు నేటి ముగింపు

టి. టి. న్యూయార్కు లండనుమీద 4.03¾ 4.03¾

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూలై 11:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	217-8-0
ఉమ్రా	(జూలై-ఆగస్టు)	198-8-0
బెంగాల్	(జూలై)	178-8-0
బ్రోచ్ అత్యధికధర	జూలై-ఆగస్టు	219-8-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	214-8-0

కిరంగా ప్రారంభమైనది. కవరింగ్ వల్ల చురుకుగా హెచ్చింది, యుద్ధపరిస్థితి ఉత్తేజకరంగా లేనందునను, అంతా అమ్మకంవల్లను మళ్లీ తగ్గక తగ్గి, చివరకు నిలకడగా ముగిసింది.

Head office: Delhi. Govt. Regd.
SREE LAKSHMI PUZZLES DEPARTMENT
No. A, Inchipet, BEZWADA.

శ్రీ లక్ష్మి పజిల్స్ డిపార్టుమెంటు, నెం. 10 A.

రు. 50,000 గెలుపొందుడు.

అతి తేలిక. ప్రయత్నించండి. గ్యారంటీగా ఉచ్చబడును.
గవర్నమెంటు, గెజిట్ ఆఫీసర్ల అధికారములో నడపబడుచున్నది.

ముగింపు తేది: 30—7—42 ఫలితములు: 5—8—42

45

మొదటి బహుమానము మా సీలు ఆన్సరుతో ప్రతిసంఖ్య సరిజావు ఆన్సరు పంపినవారికి	రూ. 25,000
రెండవ బహుమానము, మా సీలు ఆన్సరులోని 2 వరుసలు సరిగా పంపినవారికి	రూ. 15,000
మూడవ బహుమానము, మా సీలు ఆన్సరులోని క్రింది వరుస సరిగా పంపినవారికి	రూ. 6,000
ఎక్కువ కూపన్లు: అనగా 3000 లకు పైగా పంపినవారికి	రూ. 3,000
మెరిటు బహుమానములు	రూ. 1,000

ప్రతి వందకూపన్లు పంపినవారికి రు. 15 విలువగల బంగారపు ఉంగరం: గ్యారంటీగా ఇచ్చెదము.

ప్రవేశ రుసుము:—చతురము 1-కి రు. 0-4 0 చొ॥ రూపాయికి 5 చొ॥ ఎన్ని అయినా పంపవచ్చును.

పై చతురములో 8 మొదలు 35 వరకుగల సంఖ్యలను వాడి, అడ్డముగా గాని నిలువుగా గాని వేసి కూడి: చొ॥ మొత్తము 45 రావలెను. ఒక్క సంఖ్య ఒకసారిమాత్రమే వాడవలెను. దీని సీలుఆన్సరు Rev. Bank of India లో డిపాజిట్టు చేసియుంటిమి.

నిబంధనలు:—పైన తెల్పిన లేటుప్రకారము తెల్లకాగితముమీద వేసి యెన్నియైనా పంపవచ్చును. ప్రవేశరుసుము మనియార్డరుద్వారాగాని, క్రాస్ చేయని పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపవలెను. మనియార్డరు చేసినయెడల రశీదు చతురములతో జతపర్చి పంపవలెను. పైజులిస్టు కావలసినవారు రు 0-1-6 స్టాంపులు పంపవలెను. నుగింపుతేదీలోపున కూడ మీగ్రామములో సామ్మ చెల్లించి, చతురములు పంపుకోవచ్చును. బెజవాడలో వున్నవారు స్వయముగా మాఆఫీసుకు వచ్చి, సామ్మ చెల్లించి రశీదు పొందవచ్చును. ఈ కాంపిటీషనువిషయమై ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు.

గమనిక:—20-7-42 తేదీలోపుగా, 250 కూపనులకు, పైన పంపినవారికి రూ. 75 రొక్కము యిచ్చెదము. బహుమతిపొందినవి పొందకపోయినను యిచ్చెదము.

25-7-42 తేదీలోపుగా 150 కూపనులకుపైగా పంపినవారికి రూ. 40/- రొక్కము. నెం. 9 A సీలుఆన్సరు. మాను యిచ్చెదము. బహుమతులయందు మార్పులేయియును లేవు.

17	12	13
11	22	9
14	8	20

సామ్మ కూపన్లు, యీవిలాసమునకు పంపవలెను.

మేనేజరు శ్రీలక్ష్మి పజిల్స్ డిపార్టుమెంటు నెం. A.
యించిపేట, బెజవాడ.

కావలెను:—పై కంపెనీలో పనిచేయుటకు మంచి ఏజంటు కావలెను. ప్రాతినిధ్యములు వ్రాసి తెలుసుకొనవచ్చును

కరెబియన్ సముద్రంలో అమెరికను వర్తకనావ మునుగు

వాషింగ్టన్, జూలై 11:—

మ్యుంకకపు వర్తకనావ అమె

బొంబాయిలో అ. భా. కాం. సంఘ సమావేశం జరుగుతుంది

వివరాలలో మహాత్మునకు - నెహ్రూకు భేదాభిప్రాయాలు

నష్టపరిహారతీర్మానము - నాయకుల వివరణము

వార్ధా సమావేశం వివరాలు

వార్ధా, జూలై 11:—

నేడు వుదయమున వార్ధాలో 6వ తారీఖు భారతకాంగ్రెసు కార్యసంఘం సభ జరిగింది. మహాత్ముని చిత్తుతీర్మానమును గురించి సభ్యులు నేడు మళ్లీ చర్చించారు. మహాత్ముడు బొంబాయికి రానలిగినదో భారత కాంగ్రెసు సంఘసభను బొంబాయిలో జరుపుటకు తాత్కాలికముగా నిశ్చయించబడినట్లు తెలిసింది.

ఈసమస్య కేవలము రాజకీయసుగానే వుండవలెను

నేడు మధ్యాహ్నము మళ్ళీ సేవాగ్రామములో మహాత్ముని కుటీరములో కార్యసంఘ సభ జరిగింది. మహాత్ము తీర్మానమును గురించి సభ్యులు మహాత్ముడితో చర్చించారు సమావేశం అంతా తీర్మానములోని వివరములనుగురించి అభిప్రాయభేదములు కలిగినట్లు తెలిసింది. ప్రధానాంశములు సభ్యులందరు కూడా అంగీకరించారు గాని వివరముల విషయములో యేకాభిప్రాయము కలుగలేదు. "మహాత్మునితీర్మానములో మార్పులను సవరణలను చేయకుండా దానిని పూర్తిగా ఆమోదించవలెను" అని సంపూర్ణ అహింసావాదులు అభిప్రాయమైయున్నది. "ఈ తీర్మానము కేవలం రాజకీయముగానే యుండవలెను. ఫాసిస్టులు ప్రపంచంలో అన్నిదేశాలను వశపరుచుకొనగోరుతున్నందున కాంగ్రెసువారు ఫాసిస్టులకు వారిసిద్ధాంతములకుకూడా ప్రతికూలురుగానేవున్నారు. చీనా రష్యా మొదలైన దేశాలవారు ప్రజాప్రభుత్వ సిద్ధాంతమునే అనుసరిస్తున్నారు గనక కాంగ్రెసు వారికేదేశాలకు సహాయం చేయగోరుతున్నారు. ఈ తీర్మానము వీటికన్నిటికి సంబంధముగావుండవలెను" అని నెహ్రూ మౌలానా అజదుగార్లు మొదలైనవారిఅభిప్రాయము. ఈసంఘపు పలువారిఅభిప్రాయములనుమన్నించి సభ్యులందరుకూడా తీర్మానమును రేపు కాంగ్రెసుగా ఆమోదించుటకు వీలయేలాగు దానిని సవరించవలసివున్నది. దానినిగురించి రేపటి సభలో చర్చజరుగుతుంది. అందువల్ల కనీసం మరి రెండు రోజులలోగా కార్యసంఘసభ జరుగేయదు అని తెలిసింది.

భారతకాంగ్రెసు సంఘం ఆమోదము

"ఈ తీర్మానము కార్యసంఘసభవారు ఆమోదించవలెనని మహాత్ముడు కోరుచున్నాడు కాని "దీనిని భారత కాంగ్రెసు సంఘంవారు ఆమోదించవలెనని కార్యసంఘంలోకొందరు కోరుకున్నారు" నెహ్రూగారి అభిప్రాయంకూడ ఇదే.

తీర్మానములో వివరములేవి వుండవు

మహాత్ముని తీర్మానములో వివరములనుగురించి చాలా ముఖ్యమైనమార్పులు జరుగుతాయి. కొన్నివాక్యాలు పూర్తిగ తీసివేయబడును. దీనిలో వివరముగా ఒక కార్యక్రమము వుండదు. ఈ వుద్యమమునుగురించి మహాత్ముడు నాయకత్వమును వహిస్తానని మాత్రమే తీర్మానములో వుండును. దీనిని సేకరియు లందరు ఆమోదించారని లోకమునకు తెల్లడియగుటకొరకు దేశములో సార్వజనిక సత్యాగ్రహము ప్రారంభించబడవచ్చును, అని కూడా యీ తీర్మానములో వుండగలదు.

తీర్మానమిపుడు ప్రకటింపబడదా?

"కార్యసంఘసభలో ఆమోదించబడేతీర్మానము ఇపుడు ప్రకటించరు. దానిలోని వివరములన్నిటినిఇండియా, బ్రిటన్, రష్యా, చీనా, అమెరికా మొదలైన దేశాల ప్రభుత్వాలవారికి తెలియజేస్తారు. లేదా భారతకాంగ్రెసు సంఘసభ జరిగేవరకు దానిని రహస్యముగానే వుంచుతారు" అని మరికొందరంటున్నారు.

మహాత్ముని అభిప్రాయ ప్రకటన

నిన్న మధ్యాహ్నము కార్యసంఘసభలో మహాత్ముడు ఈ క్రింది అభిప్రాయములు వెలిబుచ్చినట్లు తెలియుచున్నది:—

"బ్రిటను దొరతనమువారు ఇండియాలో జాతీయప్రభుత్వము నేర్పరిచేలాగు తమలాభముకొరకే మిత్రమండలిలోని అన్నిదేశాలవారున్నూ బ్రిటను దొరతనమువారిని నిక్కచ్చిచేయవలెను. నా కోరికను బ్రిటనుదొరతనమువారు తిరస్కరిస్తేగాని నేను దేశములో సార్వజనికసత్యాగ్రహమును ప్రారంభించను. వారు తిరస్కరించేయడల అటువిమ్మట సత్యాగ్రహం మేరీతిగా జరుగవలెనో నేను నిర్ణయిస్తాను. క్రిప్సుగారి ప్రయత్నము విఫలమైనందున కాంగ్రెసువారు వెనుక దొరతనమువారికి చేసినవాగ్దానమును నెరవేర్చనవసరములేదు. యుద్ధము ముగిసేవరకు కాంగ్రెసువారు ఇండియాలో దొరతనమువారికి యుద్ధంలో కలగజేయరని ఇదివరకు నేనువాగ్దానముచేశాను. ఆవాగ్దానము నిన్నటి కాంగ్రెసువారు నెరవేర్చనక్కరలేదు."

నష్టపరిహార తీర్మానము

నెహ్రూప్రభృతుల వివరణ

నిన్న కార్యసంఘం వారు ప్రకటించిన నష్టపరిహారముల తీర్మానమును గురించి నెహ్రూ, శ్రీమతి సరోజినీదేవి, పంతు, నరేంద్రదేవు - ర్లు నేడీలాగు చెప్పారు.

"నిన్నటి తీర్మానములో ఆశ్రయ పేరోని సూచనలు; స్వయంరక్షక, స్వయంపాలక కార్యక్రమము ప్రకారము వాచివార్యములను చేయవలసిన సంఘాలవారికి ప్రత్యేకముగా చేయబడెను. ఈసంఘాలలో యితర పక్షాలవారుకూడా సభ్యులుగా చేరవలెనని ప్రకటించబడెను గనుక యిని ప్రత్యేకముగా కాంగ్రెసుకు మాత్రమే సంబంధించిన సంఘములుకావు. ఆత్మరక్షణ కార్యక్రమమున కొనసాగించుటకు యేర్పరుపబడిన వలంటీరు దళములున్నూ, వాచివార్యకార్యములను నెరవేర్చేసంఘములున్నూ తమవిధులను సరిగా నెరవేర్చడానికి వీలులేకుండా అధికారులు '44 వ నెక్షము కింద నిరోధములను కలిగిస్తున్నారు. ఇటువంటి ఉత్తరువులను యీ సంఘములవారు తిరస్కరించుటను గురించి మతీర్మానములో యీలాగు సూచనలు చేయబడెను.

స్వాతంత్ర్యప్రమాణం చదువుట నేరం కాదు

డార్జిలింగు జిల్లాజడ్జి తీర్పు

డార్జిలింగు, జూలై 10:—

సిలిగురిలో శివమంగళసింగుగారు మొదలైనవారు యే బహిరంగసభలోను పాల్గొనగూడదని సిలిగురి స. డి. మేజస్ట్రేటువారికి వుత్తరువులను సంపాదించారు. వారు స్వాతంత్ర్య ప్రమాణము చదివిన సభకు వెళ్లారని పోలీసువారు వారిమీద కేసుచేశారు. మేజస్ట్రేటువారికి శిక్షవేశారు. వారు డార్జిలింగు సెషన్సుజడ్జీ కోర్టులో అపీలు చేశారు. "దేశరక్షణచట్టము కింద కాంగ్రెసుసంఘములు అక్రమసంఘాలని ప్రకటించబడియుండలేదు. గనక బహిరంగసభలో స్వాతంత్ర్య ప్రమాణమును చదువుట నేరముకాదు" అని సెషన్సు జడ్జి తీర్పుచెప్పాడు. శిక్షను రద్దుచేశాడు.

బి. విశ్వనాథదాసుగారి కేసు

ఈనెల 24 వ తేదీకి వాయిదావేయుట

కటకు, జూలై 11—

రసూలుకొండలో స. డి. మేజస్ట్రేటు కోర్టులో బి. విశ్వనాథ దాసుగారి మీద తోడిదేసు విచారణ నేడు జరిగింది.

ఫిర్యాదుల సరళమున ముగ్గురు పోలీసు అధికారులున్నూ వక మేజస్ట్రేటున్నూ సాక్ష్యమిచ్చారు. దేశరక్షణ చట్టముకింద మేజస్ట్రేటు దాసుగారిమీద నేరస్థాపనచేశారు. ఈనెల 24 వ తేదీని మళ్లీ విచారణ జరుగుతుంది.

మస్లిముల అవిశ్వాసం

కాంగ్రెసు మస్లింలీగులకు సమాధానము

కొన్ని ప్రశ్నలకు మహాత్ముని ప్రత్యుత్తరు

అహమ్మదాబాదు, జూలై 12:—

"కొంత మంది ముస్లిముల ప్రశ్నలకు ప్రత్యుత్తరము" అనే శీర్షికక్రింద గాంధి మహాత్ముడు వ్రాసిన వ్యాసము నేటి హరిజన పత్రికలో ప్రకటించబడెను. దానిలో యీలాగు వున్నది.

"మొదట హిందువులకు ముస్లిములకు సమాధానము కలిగేలాగు మీరు చేయకపోతే దేశములో సమిష్టి సత్యాగ్రహం మేలాగు జరుగుతుందనో" అని కొంతమంది ముస్లిములు నాకు వ్రాశారు.

వెనుక నాఅభిప్రాయము కూడా యీలాగే వుండేది ప్రస్తుతము నేను ముస్లిముల మనస్సులను వశపరుచుకోలేను. ముస్లిములీగు నా మార్గమును నిరోధిస్తూవున్నదిలీగువారి వార్తాపత్రికలను చదువుటకు నేను ప్రయత్నిస్తూవుంటాను. అందువల్ల లీగువారి అభిప్రాయాలు స్పష్టంగా నాకు తెలుస్తూవుంటాయి. "గాంధి పూర్తిగా అవిశ్వసనీయుడే. అఖిలాఫతు ఆందోళనములోకూడ గాంధి దురుద్దేశముతోనే పాల్గొన్నాడు" అని వారిలో హెచ్చుమంది భావిస్తూవున్నారు. నాపట్ల వారి కిటువంటి అవిశ్వాసము కలుగుటకేవలము తాత్కాలికమే అని నేనెరుగుదును. ముస్లిముల వుద్యమములలో దేనికిగాని ముస్లిములలో యేవ్యక్తికి గాని నేనెన్నడూ యెట్టి నష్టమును కలుగజేసియుండలేదు. ఇప్పుడు కూడా ముస్లిములలో నాకు స్నేహితులు చాలా హెచ్చుమందేవున్నారు.

పాకిస్తానుస్కీము

ముస్లిములకు నామీద కలిగిన అవిశ్వాసము యేలాగు తొలగుతుందో నాకు తెలియదు. పాకిస్తాను స్కీముని స్తే తొలగుతుందని కొందరన్నారు. అది నాకు స్వాధీనమైన పనికాదు. అది సరియైనదే అన్న గట్టినమ్మకము నాకు కలిగినయడల నేనదాని కొరకు లీగువారితో సమానముగా పనిచేస్తాను. అటువంటి నమ్మకము నాకు కలగలేదు. అటువంటి నమ్మకమును నాకివ్వనైనా కలిగించవలెనని నేను కోరుచున్నాను. దాని వివరముల నన్నిటిని యిప్పటివరకూ నాకైనాకూడా తెలిపియుండలేదు. పాకిస్థానకు ప్రతికూలముగా వున్న పత్రికలలో పాకిస్థానువల్ల దారుణమైన నీతి కలుగుతుందని వ్రాస్తూవున్నారు. వాటినిచదివితేనే కంపం కలుగుతూవుంది. కాని వాటి నన్నిటిని నేను నమ్మను. పాకిస్థానను కోరుతున్నవారికి దాని వివరములన్నీ బాగా తెలిసివుంటాయి గనుక వారే వాటిని నాకు తెలుపవలెనని నేను వారిని కోరుకున్నాను. దానికి ప్రతికూలురుగా వున్నవారికి ముస్లిలీగువారు నచ్చజెప్పినారు దానికి వప్పుకొనేలాగు చెయ్యవలెనుగాని వారు వప్పుకొని తీరవలెనని నిర్బంధించజాలరు. ఈలాగు చేయుటకు స్నేహభావముతో లీగునాయకు లెవరూకూడా యిప్పటివరకు ప్రయత్నించివుండలేదు. వారు నచ్చజెప్పితే దానికి అంగీకరించుటకు కాంగ్రెసువారుకూడా సిద్ధముగానే వున్నారన్నపుడు నేను సిద్ధముగా వున్నానని వేరేచెప్పనవసరమేలేదు.

బ్రిటిషువారు ప్రభుత్వాధికారము వదిలితే?

మహాశక్తిసంపన్నులైన బ్రిటిషువారు ఇండియాలో ప్రభుత్వాధికారమును వదిలేస్థితి యెప్పటికైనా యేర్పడితే అప్పుడేమవుతుంది? దేశీయులలో పరస్పరకలహములు కలుగవచ్చును లేదా వివాదలు తొలగిన సమాధానము కుదరవచ్చును. అన్నిపార్టీల వారుకలసి ప్రజలపక్షమున దేశములో సక్రమమైన పరిపాలనము నేర్పరచవచ్చును. అది ప్రజాప్రభుత్వవిధానంగా వుంటుందో లేక సంకరమైన నిరంకుశప్రభుత్వంగానే వుంటుందో లేక కొందరుపెద్దలు కలసినేసే ప్రభుత్వంగానే వుంటుందో నేనిప్పుడు చెప్పలేను. ముందుగా దేశములో ముఖ్యములైన పార్టీల కన్నిటికి సమాధానము కలుగవలెను ఇవన్నీ జరిగిన తరువాతనె దేశీయులకు బ్రిటిషువారికి పడిం బశిక జరగవలెను. కాని యిప్పుడు వివిధ పార్టీలకు సమాధానము కలిగేలాగు కనబడుటలేదు.

వశుబల ప్రధానమైన ప్రభుత్వం

గనుక బ్రిటిషువారి మొదట ఇండియాలో ప్రభుత్వాధికారమును వదలి వేయవలెను. సారాంశము చేస్తే ఇండియాలో యేప్రభుత్వము కూడా వుండదు. భారత ప్రభుత్వము (సెంట్రలు గవర్నమెంటు) కూడా వుండదు. అప్పుడు యే పార్టీవారికి పక్షబలం చాలా అధికంగా వుంటుందో వారిప్రభుత్వమేదేశంలో యేర్పడుతుంది. ముస్లిములప్రభుత్వం యిండియాలో యేర్పడితే దానికి యడలను దానికి దేశీయులందరు లొంగిపోయినయడలను వాళ్లకు ప్రస్తుతం పాకిస్థానుస్కీమును అమలుజరుప గలుగుతారు. దానిని మరేపార్టీవారున్నూ ప్రతిఘటించజాలరు

స్వైక్యలేపను బేరాలు

హిందువులకూడా ఈలాగే చేయవచ్చును. సిక్కులజనసంఖ్య హెచ్చుగావున్న ప్రాంతాలలో వారుకూడా యీలాగే చేయవచ్చును. ఈలాగు ప్రతి పార్టీవారు కూడా చేయవచ్చును. ఇవన్నీ స్వైక్యలేపను బేరాలే గనక నేనుకూడా వక బేరమును సూచిస్తాను.

కాంగ్రెసు ముస్లిములీగు పార్టీలు కలియుట

దేశంలో కాంగ్రెసు ముస్లింలీగు యీ రెండు పార్టీలున్నూ అధికమైన కట్టుబాటుతో పనిచేసూవున్నాయి గనక ఈ రెండుపార్టీలకు సమాధానము కుదరవలెను. ప్రజలందరూ ఆమోదించుటకు వీలైన ప్రభుత్వములను యీ రెండు పార్టీలవారూ కలిసి తాత్కాలికముగా యేర్పరచవలెను అటుతరువాత ప్రజలందరూ కూడా యెన్నుకొన్న సభ్యులతో కూడిన సక్రమమైన ప్రజాప్రతినిధిసంఘముతో యేర్పడవలెను.

ఇండియాలో బ్రిటిషువారి అధికారముండగూడదు, అనేదే యీ వుద్యమముయొక్క ముఖ్యమైన ఆశయము. అటు తరువాత దేశములో స్థిరమైన ప్రజాప్రభుత్వ మేర్పడవలెను. ఆప్రభుత్వము వారు యుద్ధఫలితమును నిర్ధారణగతేలుస్తారు. వారు అహింసావిధానమునే అనుసరిస్తారని నేనాశిస్తాను. ఈయుద్ధములో మాత్రము భారతీయులనురేలాటి శక్తిని మాపించజాలరు. బ్రిటిషువారి పరిపాలనకింద వారి సహాయముతోనే ఇండియాలో పాకిస్తానుని యేర్పరచవలెనని ముస్లిములీగువారు కోరుతూవున్నయెడల నాకు దానితో యేమీ సంబంధములేదు. ముస్లింలీగువా రీలాగు కోరనియడలను వారు ఇండియాకు స్వాతంత్ర్యము కలుగవలెననిన్నీ ఇండియాలో పాకిస్థాను యేర్పడవలెననిన్నీ వారు కోరేయెడలను వారుకూడా యీపోరాటములో యెందుకు చేరగూడదు.

పాకిస్థాన్‌కు ఆంధ్రరాష్ట్రానికి సామ్యమే లేదు

గాంధీజీ హరిజనవ్యాసం

అహమ్మదాబాదు, జూలై 12:—

గాంధీజీ నేడు హరిజనపత్రికలో ఇట్లా వ్రాస్తున్నారు:—

పాకిస్థానుకు ఆంధ్రులవిభజనకు సామ్యమే లేదు. దేశాన్ని భాషలనుబట్టి రాష్ట్రాలుగా పునర్నిర్మాణం చెయ్యాలనేది ఆంధ్రుల విభజనకోర్కె. భారతదేశంలోని ఇతరు లెవ్వరితో తమకు సమానమైన హక్కులు లేవనిగాని తామొక ప్రత్యేకజాతి అనిగాని ఆంధ్రులు అనటంలేదు. పాకిస్తాన్ అన్నానో—ఎవ్వరితో సంబంధంలేకుండా కొంత భాగాన్ని విడదియ్యాలనేదిగా ఉంది. ఈరెంటికిసామ్యంగాని, సమానమైందిగాని ఏమీ కనిపించదు.

ఈడుపుగల్లులో అగ్నిప్రమాదము

నోరులేని నూరుజంతువుల బలవన్మరణము

వుయ్యూరు, జూలై 10:—

బందరు బెజవాడ బస్సురోడ్డు ప్రక్కన వున్న యీడుపుగల్లులో పెద్దపూరిపాకలో నెల్లూరుజిల్లా వాస్తవ్యుడు నారాయణ అనువాడు ఆకుపోట పెంచుకొనుచు కాపురమున్నాడు. ఆ పూరి గొల్లవాని నూరు గొర్రెలు ఆ పాకలో రాత్రి తాలి మడిసలు వేసినారు. గత రాత్రి ఎవ్వరో గుర్తుతెలియని ఆ పాకకు అన్ని అంటించగా నిద్రలో వున్న నారాయణదంపతులు ప్రాణాపాయముతప్పించుకొని దేహములతో బయటబడినారు. వారి తాలూకు 90 రూపాయల నోట్లు కాలిపోయినవి. పాకయజమాని రెండు బంధ్లు పనులబడి పోయినవి. పాకలో నున్న నూరు గొర్రెలు మలమలమాడి ఒకటిపై నొకటి బడి ప్రాణాలు వీడినవి. ఈ విషయము పోలీసువారికి రిపోర్టు చేసినారు. (స్వ. వి)

రాజాజీది తప్పుదారి

ఇప్పటికైనా దాన్నివదిలితే మంచిది

శ్రీ జగత్ నారాయణలాల్ విజ్ఞప్తి

పాట్నా, జులై 11:—

అ. భా. కాంగ్రెసు సంఘసభ్యులును, అలహాబాదులో అ. భా. కాం. సంఘ సభలో పాకిస్థాన్ ప్రతిక్రియలు తీర్మానము నుపపాదించిన వారును అగు శ్రీ జగత్ నారాయణలాల్ గారును ఒక ప్రకటనచేయుచు, రాజగోపాలాచారిగారు ఒక పెద్ద సిద్ధాంతమునకుగాక, తాత్కాలిక కారణమునుబట్టి కాంగ్రెసు సభ్యత్వమునకుగూడ రాజీనామాయీయ నిశ్చయించుకొనుట యుక్తముగాదనుచున్నారు. మతములను బట్టి దేశవిభజనజరిగిన విపత్తు కలుగునని అంగీకరించుచు ఆ సిద్ధాంతాన్ని ఒప్పుకున్నంత మాత్రాన అది జరుగదనుచున్నారు. ఈమధ్య రాజాజీ ఖాలీకాజ్జనారి ఉపన్యాసంలో పాకిస్థాన్ సిద్ధాంతాన్ని ఒప్పుకుంటే ఇస్లాంవ్యాప్తి యెట్లా జరుగగలదో చెప్పినమాటలు రాజాజీ గమనిస్తే బాగుంటుంది. ఆయన పట్టుకొన్న మాటను వదలలేకున్నారు. గాంధీజీ బ్రిటిషువారు వదిలిపోనంతకాలం హిందూ ముస్లిం సఖ్యం కుదరదని జెప్పుతున్న మాటలు కూడా ఆయనకు నచ్చటం లేదు. గాంధి మహాత్ముడు కాంగ్రెసు యీదేశాన్ని దాస్యం నుంచి విముక్తి చేయటానికి పెద్ద ఉద్యమం ప్రారంభించేటప్పుడు రాజాజీ కాంగ్రెసులో ఆంతరంగికాలోచనలలో ఉండియుండవలసింది.

రాజాజీయిపుడుచేయదలచిన పనియేమాత్రం మాకు సంతోషంగాలేదు. ఆయన తప్పుదారి వదలి అందరును అంగీకరించు అభిప్రాయము కలుగుటకొరకు తన పురాసహచరుల కోర్కెలను మన్నించి, తనసేతయు గాధమిత్రుడును అసగాంధిమహాత్ముని తోడ గలసి దేశస్వాతంత్ర్యముకై పనిచేయవలెనని విజ్ఞప్తిచేయుచున్నాను.

అంబాయినాలో జాపనీయుల క్రౌర్యం

లండను, జులై 11:—

న్యూగినీకి పశ్చిమంగా ఉన్న మొలక్కా దీవుల్లో ఉన్న అంబాయినాలోని ప్రతి పడచి ఆఫీసరును క్రేల్చివేస్తామ, యూరోపియన్ల సందర్శి నిర్బంధశిబిరంలో హత్యచేస్తామని బెదరించి పడచి మాజీ సేనాధికారినుండి అఖాతంలో ఎక్కడెక్కడ మందుగనులుంచబడ్డాయో జపానువాళ్లు కనుక్కొన్నారు. జపాను డిస్ట్రాయరు ఒకటి మందుగనితగిలి మునిగిపోయి, సిబ్బంది అంతా గంగ పాలయ్యాక వాళ్లీపని చేశారు. అంబాయినానుంచి వచ్చిన వచ్చిఆయన ఒకడు అక్కడ ఐరోపీయుల అవస్థ దుస్సహంగా ఉన్నదని అది నానాటికి అధ్వాన్నమౌతోందని చెప్పాడు. బియ్యం మట్టుకు దిట్టంగా ఉన్నాయిట పాలు, మాంసం, కూరలు శూన్యంగా ఉన్నాయట. పిల్లల స్థితి చాలా అవస్థగా ఉందట. చాలమందికి రక్తగ్రహణిపట్టుకుందట. అంబాయినాలో అంతా కళావిహీనమై ఉన్నదని, జపానువాళ్లను దేశస్థులు నమ్మటంలేదని చెప్పారు.

అఖిలభారత ప్రోగ్రెసివు ముస్లింలీగు

ఫజలులు హకుగారి ప్రకటన

లక్నో, జూలై 11 —

అఖిలభారత ప్రోగ్రెసివు ముస్లిం లీగును స్థాపించి బెంగాలు ప్రధాన మంత్రి ఫజలులు హకుగారు నేడీలాగు వక ప్రకటన చేశారు.

నాకు జరిగిన అన్యాయమును తొలగించవలసినదని కడపటిసారి నేను భారత ముస్లిం లీగువారిని కోరుతాను. పన్నుశీగుమంతి తొలగిస్తూ 10-12-41 వ తేదీని జిన్నాగారు వుత్తరువు చేశారు. ఇదినిరంకుశమైన అన్యాయము. నిష్ప్రయోజకము. మనకటిమంత్రివర్గంలోని వ్యక్తులతో మాత్రమే నేను కలహిస్తున్నాను. ముస్లింలీగుకూ ఆవ్యక్తులకూ యేమీసంబంధము లేదు గనక లీగుతోను ముస్లిములతోను నాకు వివాదంలేదు. నేనేదో మహాపరాధము చేశానన్న దురభిప్రాయము యిపుడుకూడా ముస్లిములీగువారిలో చాలామందికి వుంది. ముస్లింలీగుకు యిపుడు అధికారులుగా వున్నవారు చాలా నిరంకుశంగా పనిచేస్తున్నారు. ముస్లింలీగు సభ్యులు వీరికి భయపడి తమ నిజాభిప్రాయములను చెల్లడించనడము లేదు. ఈ నిరంకుశత్వము అంతకిత్తేగాని ప్రజాప్రభుత్వ విధానమున్నూ యిస్లాంమతి నిజతత్త్వమున్నూ యేర్పడవు. నాకడపటిప్రయత్నముకూడ విఫలమైనయడల అనగా నాకు జరిగిన అన్యాయమును ముస్లింలీగువారు తొలగించనియడల నేను అఖిలభారత ప్రోగ్రెసివు ముస్లింలీగును గురించి గట్టి ప్రయత్నమునుచేస్తాను. ఇది కేవలము ప్రజాప్రభుత్వ సంస్థగానే వుంటుంది. ఏడుసెలలనుంచి నేను పోషికపట్టాను. ఇటుపైని నేను వోరిమిని పూనజాలను.

మొదట బెంగాలులో యేర్పరుచుట

నేను మొదట బెంగాలులో యేర్పరుస్తాను. తరువాత దేశమందంతటా సంచారముచేస్తాను. సెప్టెంబరులో లక్నోలో అఖిలభారతసభను జరుపుతాను.

చైనా నిలబడుటకు కారణం

చుంకింగు మేయరు బ్రాడ్‌కాస్టు

బొంబాయి, జూలై 11:—

చుంకింగ్ మేయరు డా॥ కె. సి. వూగారు అమెరికాకు బ్రాడ్‌కాస్టు చేస్తూ అయిదేండ్లుగ శత్రువు నెదిర్చి చైనా నిలబడటానికి బాధల నొర్చుకొనే శక్తి, ప్రజలలో జాతీయ చైతన్యం చాంగ్-కై-షేక్ నాయకత్వమే కారణమని తెలుపుకున్నారు

ఇంగ్లండులో అమెరికనుల విమానాశ్రయం

లండను, జూలై 11:—

అమెరికా సంయుక్తరాష్ట్రాల విమాన శాఖవారింగ్లండులో ఒకచోటచక్కనివిమానాశ్రయం నెలకొల్పారట. ఇక్కడ అమెరికా విమానాలు ఎగిరే తుర్గాలు బోర్టుకాం బర్లు ఉన్నవి. అమెరికా యుద్ధంలో చేరాక ఇదొక విశేషము.

బయటి మెరుగు!

మీరు అనుదినము స్నానముచేయునప్పుడు, మీ శరీరము లోపలగూడ శుభ్రముచేయుట అంతే ముఖ్యమని జ్ఞాపకముంచుకొనుడు. అందుచే ఆరోగ్యమునకు ప్రథమ సూత్రము అంతశ్శుచినికూడ శ్రద్ధగా చూచుకొనుడు. ఈ సూత్రము నవగుంచినచో మలబద్ధమువలన వచ్చు తలనొప్పులు, పిత్తము, అజీర్ణము తిదితరములగు బాధలనుండి విముక్తులగుదురు.

అంతశ్శుచికి అనుదినము సేవించుడు.

ఆంధ్రూస్ లివర్ సాల్టు

ANDREWS LIVER SALT

ఆరోగ్యపానీయము, విరేచనకారిమైన టానిక్

శుభ్రముచేయును - చలువచేయును - హాయిగొల్పును - శక్తినిచ్చును

No. 98



సున్నితమైన చర్మమునకు ఎక్కువ సంరక్షణ అవసరము

మీ పసిబిడ్డ మృదువైన చర్మమునకు కూటికూర మెడికేటెడ్ టాయిలెట్ సబ్బును (Cuticura Medicated Toilet Soap) ఉపయోగించి చర్మమునకు మరింత సంరక్షణ నొసగుము. చెడుసబ్బులవలన పసిబిడ్డల మృదువైన చర్మమునకు నెరుపు కలుగును. చర్మమును మృదులపరచి, పుండ్లను మాన్పు, విషనివారకర మగు వస్తువులు కూటికూర సబ్బునందు (Cuticura Soap) కలవు.

కమిస్టు లందరివద్దను, బజారులలోను దొరకును.

కూటికూర సబ్బు

CUTICURA SOAP

కూటికూర సబ్బు (Cuticura Soap) యిప్పుడు (స్నానమునకు) పెద్ద బిళ్లలుగాను, (మామూలు సైజులో) చిన్నబిళ్లలును దొరకును.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.